

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 28, ఏప్రిల్ 2025 | 16 పేజీలు






## ఆనాడైనా... ఈనాడైనా

# తెలంగాణకు విలన్ కాంగ్రెస్..

**బీఆర్ఎస్‌ది 25 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర..**

**10 సంవత్సరాలు అద్భుతమైన పరిపాలన...**

**నాడు పదవుల కోసం పెదవి విప్పలేదు.**

**చంద్రబాబు తెలంగాణ పదాన్ని నిషేధించాడు..**

**ప్రాణాలకు తెగించి ఆమరణ దీక్షకు కూర్చున్న..**

**కేసీఆర్...**

హన్మకొండ బ్యూరో. ఏప్రిల్ 27.ప్రభాత వార్త: అనాడు అయిన ఈనాడు అయిన తెలంగాణకు విలన్ కాంగ్రెస్ అని బీ అర్ ఎస్ చీఫ్ కేసీఆర్ అన్నాడు. హన్మకొండ జిల్లా ఎలుకతుర్తి మండలం లో జరిగిన బీ అర్ ఎస్ రజతోత్సవ సభ లో ముందుగా జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడి మృతులకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ పాల్గొని మాట్లాడుతూ నా కండ్ల ముందు తెలంగాణ అన్యాయం అవుతుందనీ బాధ పడ్డారు.భూముల ధరలు తగ్గాయి, ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలింది అన్నారు. కన్నతల్లి, జన్మభూమిని మించిన స్వర్గం లేదని అన్నారు. వరంగల్ నేల కాదు.. ఎంతోమంది వీరుల్ని కన్న గడ్డ అని చెప్పారు. ఇవాళ ఈ గడ్డ మీద బీఆర్ఎస్ సభ పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇదే రోజున గులాబీ జెండా ఎగిరిందని గుర్తుచేశారు. ఆ నాడు గులాబీ జెండాను ఎంతోమంది అవమానించారని చెప్పారు. కానీ ఎనాడూ నిరాశ చెందలేదని,నిర్విరామంగా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామని అన్నారు. ఉద్యమం జెండా ఎట్టి పరిస్థితుల్లో దించే ప్రసక్తే లేదని కార్యకర్తలను మాటిచ్చాను. జెండా దించితే నన్ను రాళ్లతో కొట్టాలని స్వయంగా చెప్పానని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చినా జెండా దించలేదని అన్నారు. చీకట్లను పారద్రోలి తెలంగాణలో వెలుగులు తీసుకొచ్చామని తెలిపారు. వలసవాదుల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించామని తెలిపారు.



2 లో..

## ఎల్కతుర్తి సభకు జన సమీకరణలో

# విఫలమైన మాజీ ఎమ్మెల్యే



16లో..

**మానుకోట నుండి అంతంత మాత్రంగా వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు**

**నియంతలా వ్యవహరిస్తున్నారంటున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు**

**నేతల వర్గపోరుతో కార్యకర్తల్లో అసహనం**

**పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారంటూ ఆరోపణలు**

**6 రోజులుగా కర్రెగుట్టను జల్లెడపడుతున్న భద్రతా బలగాలు...**

**38 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు వస్తున్న వార్తలును ధ్రువీకరించని అధికారులు..**

**అంతమే... అంతిమ పంతంగా భద్రతా బలగాల దూకుడు...**

**కర్రెగుట్టల గుహల్లో మావోయిస్టులు ఉడాయింపు...**

**గుహల్లో కాలుమోపిన భద్రతా బలగాలు...**

**ఆరోరోజు భద్రతాబలగాల కీలక అడుగు...**

**ఇంకా కొనసాగుతున్న గాలింపు చర్యలు...**



2 లో..

## ఆపరేషన్ కర్రెగుట్టలు...

# ఆఖరి పోరాటమా...

ములుగు జిల్లా క్రైమ్, (వెంకటాపురం)ప్రభాతవార్త :

గత ఆరు రోజులుగా కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు కర్రెగుటలపై కొంత పట్టు సాధించాయి. కాల్పుల విరమణ పాటించాలనిమావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి భూపేష్ చేసిన ప్రకటనపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మోనం ప్రకటించింది. సానుకూల చర్చలపై మావోయిస్టులు ఇప్పటికే మూడు దఫాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపారు. కనీసం నెలరోజులైనా కాల్పుల విరమణ పాటించాలని ఇప్పటికే మావోయిస్టులు..




# ఆనాడైనా... ఈనాడైనా తెలంగాణకు విలన్ కాంగ్రెస్..








### మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి వచ్చాక విధ్వంసమైె తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పారు. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి మూడేళ్లలో కాళ్లేశ్వరం కట్టి, పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండించామన్నారు. దళితబంధు, రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబీమా వంటి అనేక చారిత్రాత్మక పథకాలు తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజల రూపురేఖలు మార్చుకున్నామని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో గోసపడ్డారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అన్నారు. తెలంగాణ సాధించుకొస్తామని బయల్దేరిన ఉద్యమకారుల్ని ఇందిరా గాంధీ ప్రభుత్వం పిట్టల్లా కాల్చేసిందని తెలిపారు. మళ్లీ అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉందనిప్రజలంతా గమనించాలని సూచించారు.

### ఆనాడైనా... ఈనాడైనా తెలంగాణ కు విలన్ కాంగ్రెస్..



25 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర.. 10 సంవత్సరాలు అద్భుతమైన పరిపాలన... నాడు పదవుల కోసం పెదవి విప్పలేదు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు, పాల్గొన్నారు.

### కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా..?

కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నారు.. ఇది సాధ్యమా అని అడిగారు. మన సభకు ప్రజలు రాకుండా అనేక ఆటంకాలు సృష్టిస్తున్నారు.. బీఆర్ఎస్ సభల్ని ఆపుతారా.. ఈ ప్రభంజనాన్ని ఎలా ఆపుతారు అని అడిగారు.కాంగ్రెస్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చారు.. దాని గురించి వైద్యారోగ్య శాఖ అధికారులను అడిగి తెలుసుకుని.. అది మంచి పథకమని నేను కొనసాగించాను అని కేసీఆర్ తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకం పేరు కూడా మార్చకుండా.. మేము కొనసాగించాం అన్నారు. కానీ, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేసీఆర్ కిట్స్ ను ఎందుకు బంద్ చేశారు అని అడిగారు. ఎవరైనా వాటిని ఆపుతారా.. పేదల కోసం తీసుకొచ్చి ఈ పథకాన్ని ఆపడం దారుణమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ప్రభుత్వం నడపడం చేతకాక.. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### హామీలతో ఏమార్చారు...

చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, కల్యాణలక్ష్మి శ్రీ పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదని, ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారని కాంగ్రెస్ పై కేసీఆర్ ఫైర్ అయ్యారు. ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్టు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారన్నారు.

### తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసింది కాంగ్రెస్సే...

ఆనాడు, ఈనాడు తెలంగాణకు కాంగ్రెస్సే మొదటి విలన్ అని కేసీఆర్ విమర్శించారు. 1956లో తెలంగాణను ఆంధ్రలో కలిపింది జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ నిరంకుశంగా అణచివేసిందని మండిపడ్డారు. 1969లో మూగబోయిన తెలంగాణ నినాదానికి గులాజీ జెండా తిరిగి జీవం పోసిందన్నారు. తెలంగాణ ఇస్తామని ప్రకటన చేసి ఆంధ్రలో వ్యతిరేక ఉద్యమం ప్రారంభం కావడంతో వెనక్కి తగ్గారని అగ్రహం అయ్యారు.

---

# ఆపరేషన్ కర్రెగుట్టలు... ఆఖరి పోరాటమా...



### మొదటిపేజీ తరువాయి

స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే ఏరివేత షూరు అంటు తమ సందేశాన్ని స్పష్టం చేసారు. మావోయిస్టుల అంతమే అమిత్ షా పంతంగా సాగుతున్న ఈ దూకుడు మునుముందు ఎటువంటి చర్యలకు దారితీస్తుందో చూడాలి.

### రంగంలోకి ఆర్మీ హెలికాప్టర్లు...

కర్రెగుట్టలలో కీలక మావోయిస్టు నేతలు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న కేంద్ర నిఘా వర్గాల సమాచారంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి, అణువణువణ జల్లెడ పడుతున్నాయి.వారంరోజులుగా భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. హెలికాప్టర్ల ద్వారా బిజిల్ రాకెట్ లాంఛర్లను వదులుతూ మావోయిస్టు సమూహాలను చెల్లాచెదురు



చేస్తున్నారు.రోజుకు రెండు నుండి మూడు హెలీకాప్టర్లను ఉపయోగిస్తూ,మారోవైపు

అత్యాధునిక డ్రోన్ల ద్వారా మావోల కదలికలను పసిగట్టి ఆ దిశగా ఆపరేషన్ చేపడుతున్నారు.ఈ క్రమంలో ముగ్గరు మావోయిస్టులు మృతిచెందారని బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వెల్లడించిన విషయం తెలిసిందే..

### శాంతి చర్చలపై చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వం మౌనం..


శాంతి చర్చలపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మౌనం దాల్చింది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టులతో ఎటువంటి చర్చలు జరపడానికి సుముఖంగా లేకపోడటంతో కేంద్ర ప్రభుత్వ బలగాలు దూకుడును ప్రదర్శిస్తున్నాయి.ఇప్పటికే మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో ఎఫ్ ఓ బి ( ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ ) నిర్మాణాలను చురుగ్గా చేపట్టడంతోపాడు సెర్చ్ ఆపరేషన్ ను ఉధృతం చేసింది.దండకారణ్యంతోపాటు నేషనల్ పార్క్ ప్రాంతాలను చుట్టముట్టి భారీ ఆపరేషన్ లు చేపడ్డటంతో అక్కడ మావోయిస్టుల మనుగడ కష్టతరం కావడంతో నెల రోజుల క్రితమే కర్రెగుట్టలకు తమ మాకాం మార్చారు.

### భద్రతా బలగాల గాలింపు చర్యలతో మావోయిస్టులు పరేషాన్...

భద్రతా బలగాల గాలింపు చర్యలతో మావోయిస్టులు పరేషాన్ అవుతున్నారని తెలుస్తోంది.కర్రెగుట్టలో గత వారంరోజులుగా జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ తో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న కూబింగ్ తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ముందుగానే ఓ పథకం ప్రకారం అక్కడి గుహల్లో తలదాచుకొని తమకు కావాల్సిన నిత్యవసర వస్తువులను సమకుర్చుకున్న వాటిని వినియోగించుకునేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది.44 డిగ్రీల ఉష్ణోగ్రతలో ( బ్లాక్ హిల్స్ ) నల్లని బండరాయి గల గుట్టల్లో దిన దిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు.ఆహర పదార్థాలు వండుకుంటే భద్రతా బలగాల పసిగడతాయని వండుకు తినలేని పరిస్థితి కనీసం గ్రామస్తుల ద్వారా ఆహరం తెప్పించుకుందామన్నా భద్రతా బలగాలు వారిని ఇళ్లకే పరిమితం చేసారు.సెర్చ్ ఆపరేషన్ కొనసాగినన్ని రోజులు గ్రామస్తులు ఎవరూ అడవిలోకి వెళ్లవద్దని హుకుం జారీచెయ్యడంతో వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది.బీమారంపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి ,కాస్తూర్ పాడు, మజ్జురు, కొత్తపల్లి, పూజారికాంకేర్ ప్రజల ఇబ్బందులు వర్ణణాతితంగా ఉన్నాయి.వారంరోజులుగా ఆకాశంలో హెలికాప్టర్ రణ గోన ధ్వనులతో అడవిలో భద్రతా బలగాల బూట్ల చప్పళ్లు తప్ప తమకేమి తెలియడంలేదని బాహ్య ప్రపంచంతో సంబందాలు తెగిపోయాయని పాత్రికేయులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

### గుహల్ని చేదిస్తున్న భద్రతా బలగాలు

కర్రెగుటలను తమ భద్రతా వలయంలోకి తీసుకున్న బలగాలు సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది నిప్పులు చిమ్మె ఎండలో సుమారు ఎనిమిది వందల అడుగుల దూరం నిటారుగా ఉన్న గుట్టలకు ఎక్కడం జవాన్లకు పెను భారంగా మారింది.ఐదురోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలలో 50 మందికి పైగా జవాన్లకు ఎండవేడిమికి వడదెబ్బ తగిలి కుప్పకూలినట్లు తెలిసింది.వీరిని హెలికాప్టర్ ద్వారా బీజాపూర్ హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు సమాచారం మరికొంత మంది అంబులెన్స్ భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించినట్లు తెలిసింది.మావోలు అమర్చిన బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా మందుపాతరలను గుర్తించి వెలికితీస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో శనివారం రాత్రి మావోయిస్టులు దాగి ఉన్న భారీ గుహను గుర్తించాయి.అయితే భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు అక్కడ నుండి మకాం మార్చినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. కర్రెగుటల్లో విశాలమైన గుహలు చాలా ఉన్నాయని అక్కడ గతంలో నివాసం ఉన్న ఆదివాసీలు తెలిపారు.కర్రెగుటల్లో మావోయిస్టుల జాడ కనిపెట్టి వారిపై పైచేయి సాదించే వరకు కూబింగ్ నిరంతరం కొనసాగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం.



# సమీకృత మార్కెట్ లలో ఎక్కడి పనులు అక్కడే

### సరిపోని బడ్జెట్..పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్!!

### మందుబాబులకు అడ్డాలుగా మారిన వైనం

*(పరకాల ప్రభాత వార్త)*

రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వినియోగదారులకు ఒకే ప్రదేశంలో అన్ని వస్తువులు దొరికేలా సమీకృత మార్కెట్ ల నిర్మాణానికి గత ప్రభుత్వహయాంలో శ్రీకారం చుట్టారు. వినియోగదారులకు సౌకర్యవంతంగా,సమయం వృధా కాకుండా ఉండేందుకు మంచి ఆశయంతో చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు ప్రస్తుతం ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దీంతో ఆ భవనాలు మందుబాబులకు అడ్డాలుగా మారాయి. 50వేల జనాభా ఉన్న పురపాలికలో ఒక మార్కెట్,లక్షజనాభా కంటే ఎక్కువ ఉన్న పట్టణాల్లో మరో మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు నాటి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. మార్కెట్ ల నిర్మాణాల కోసం టీయూఎఫ్ఐడీసీ (తెలంగాణ అర్బన్ ఫైనాన్షియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్) నుంచి నిధులు మంజూరు చేశారు. పూర్తిస్థాయిలో నిర్మాణానికి ఈ నిధులు సరిపోకుంటే గ్రీన్ బడ్జెట్, పట్టణ ప్రగతి నిధులను వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో పనులు సాగాయి. కూరగాయలు, మాంసం, చేపలు, పండ్లు, పూలు, తదితర నిత్యావసర వస్తువుల విక్రయాలు వేరు వేరు చోట్ల ఉండటంతో ప్రజలకు రవాణా ఇబ్బందులతో పాటు సమయం వృధా అవుతున్న నేపథ్యంలో అన్నీ ఒకేచోట లభించేలా సమీకృత మార్కెట్ ల నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం పరకాల పురపాలక సంఘం పరిధిలోని వెల్లంపల్లి రోడ్డు లోని అతిథి గృహం స్థలంలో 4.5 కోట్లతో 2022వ సంవత్సరంలో పనులను ప్రారంభించారు. ప్రస్తుతంగతసంవత్సర కాలం నుంచి పనులు నిలిచిపోయాయి. అది నేడు మందుబాబులకు అడ్డాగా మారింది. ఆ దారి వెంబడి మహిళలు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. సమీకృత మార్కెట్ కొద్ది శాతం నిధులు వెచ్చిస్తే పూర్తయ్యేలా ఉన్న భవనం అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించడంతో పూర్తి కాకుండా నిరుపయోగంగా మారింది. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీకృత మార్కెట్ నిర్మాణం పై దృష్టి సారించి వెంటనే వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# రజతోత్సవ సభకు కదిలిన బిఆర్ఎస్ నాయకులు

*పరకాల ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)*

ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదివారం పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు భారీగా కదిలారు. పరకాల పురపాలక సంఘం, మండలంలోని 10 గ్రామ పంచా యతీల నుంచి వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తొలుత పరకాల పట్టణంలో బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించి సభకు తరలే వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ నేడు బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది.. లక్ష్యాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలు గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ దేశ అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 27( ప్రభాత వార్త)*

దేశ వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక,రాజకీయ, సాంకేతిక రంగాలలో సమగ్రాభివృద్ధికి పునాదులు వేసి విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీయని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆత్మకూర్ లో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నిర్వహించారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేక శాంతి, అహింస మార్గాలతో ఉద్యమాలను చేపట్టి పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మహనీయుడు అంబేద్కర్ రూపంలో రచించి ఈ జాతికి అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం సామాజిక న్యాయాన్ని పాటించి ఈ దేశంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులను, అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన తెలిపారు.నేడు బిజెపి పార్టీ మతం భావజాలంతో దేశాన్ని విచ్ఛిన్నం చేసి దేశ ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించి సమైక్యంగా జీవించే ప్రజలను కులం,మతం, ప్రాంతం, భాష,సంప్రదాయ, సంస్కృతిలపై దాడులకు ప్రేరేపిస్తూ ఉగ్రవాద దాడుల మూలాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారపీఠాన్ని అధిరోహించడం కోసం దేశ సమైక్యతను దెబ్బతీస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకే విధానాలను, సిద్ధాంతాలను పాటిస్తూ అధికార దాహార్తి తీర్చుకోవడానికి దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు మత, ప్రాంత, రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# బిఆర్ఎస్ సభకు ప్రజలను భారీగా తరలించిన పార్టీ శ్రేణులు

**రాష్ట్రవ్యాప్తంగా సభకు తరలిన 3000 ఆర్టీసీ బస్సులు**

**వరంగల్ జిల్లా నుండి 300 ఆర్టీసీ బస్సులు**

**సభకు వేలాది ప్రైవేట్ వాహనాలు ఏర్పాటుచేసిన పార్టీ శ్రేణులు**

**అధికార పార్టీని మించిన సభా ఏర్పాట్లు**

*ఏప్రిల్ 27, (ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభకు పార్టీ శ్రేణులు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 300 బస్సులు ఏర్పాటు చేయగా రాష్ట్రవ్యాప్తంగా 3000 ఆర్టీసీ బస్సులు సభకు ఏర్పాటు చేశారు. సభకు ఒక్క హనుమకొండ జిల్లా నుండే పార్టీ శ్రేణులు లక్ష మందికి పైగా ప్రజలను తరలించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది జనాన్ని పార్టీ శ్రేణులు బహిరంగ సభకు తరలించారు. వేలాది ప్రైవేట్ వాహనాల్లో కూడా ప్రజలను తరలించడం నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ సభల కంటే ప్రతిపక్ష పార్టీ ఏర్పాటుచేసిన ఈ సభకు భారీగా జనాన్ని తరలించడంలో పార్టీ శ్రేణులు డబ్బులకు ఏమాత్రం వెనకాడకుండా వాహనాలతో పాటు సభకు వెళ్లే జనానికి భోజనాలు మంచినీళ్ల తో పాటు డబ్బులు భారీగా కుమ్మరించినట్లు తెలుస్తోంది. సభ విజయవంతం చేయడానికి బిఆర్ఎస్ శ్రేణులు గత నెల రోజులుగా శక్తి వంచన లేకుండా సభకు ప్రజలు తరలించడం కొరకు అనేక గ్రామాల్లో సభలు సమావేశాలు పెట్టి గ్రామ గ్రామం నుండి బస్సు లేదా ప్రైవేట్ వాహనాల ద్వారా తరలించే విధంగా ఏర్పాటు చేశారు. రాబోయే గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బి ఆర్ ఎస్ పార్టీ గెలుచుకోవాలని ఉద్దేశంతో పార్టీ శ్రేణులు డబ్బులకు ఏమాత్రం భయపడకుండా సభకు తరలించడానికి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తెలుస్తోంది. ఏది ఏమైనా రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోసం శక్తివంతన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఎల్కతుర్తి సభకు గీసుకొండ మండలం నుండి భారీగా తరలిన కార్యకర్తలు

*ఏప్రిల్ 27, (ప్రభాతవార్త గీసుకొండ :*

పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభకు గీసుకొండ మండలం నుండి 2000 మంది పైచిలుక కార్యకర్తలు వెళ్లిన తెలుస్తోంది. వారితోపాటు భారీగా జన సమీకరణ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో ఆర్టీసీ బస్సులతోపాటు ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేశాయి. ప్రభ బండ్లు, కళాకారులతో డప్పులు, వాయిద్యాలు, నృత్యాలు. దాన్సులు చేసుకుంటూ ఎల్కతుర్తి వరకు సభా ప్రాంగణానికి ఆటపాటలతో బయలుదేరారు. ఈ సభ కు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ జెండాలను ఆవిష్కరించి సభకు తరలి వెళ్లారు.

# బావిలో దూకి ఆత్మహత్య

*గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*

మండలంలోని తేజావత్ రాంసింగ్ తండా శివారు గాంగ్లా తండాలో చందావత్ కళ్యాణి(16) అనే బాలిక వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఆ బాలిక వ్యక్తిగత విషయాలకు సంబంధించి తల్లిదండ్రులు మందలించారని క్షణికావేశంలో శనివారం సాయంత్రం తమ ఇంటి సమీపంలోని బావిలో దూకి మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిద్దాం..

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.రావు

*ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:*

మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం అని, కార్మిక వర్గ విజయానికి చిహ్నం అని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్లేనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు విఎస్ రావు అన్నారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాలులో మెట్టు రవి అధ్యక్షతన సిఐటియు రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులలో లేబర్ కోడ్స్ కార్మికుల పై ప్రభావం అనే అంశంపై వి ఎస్ రావు మాట్లాడుతూ కార్మిక కోడ్ ల వలన దేశంలోని కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా ఈ కోడ్ లలో ఉందని దీనికి వ్యతిరేకంగా మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉద్యోగులు కార్మికులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మే ఒకటి నుండి వారం రోజులపాటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ మేడే ను జరపాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల కార్పోరేట్ మతోన్మాదుల దోపిడీ దాడులు అణిచివేతలు వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ వర్గ ఐక్యతను సాధించి వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని వి.ఎస్.రావు కార్మికులకు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేయరాదని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలన్న లక్ష్యంతో 139 వ మే డే ను కార్మిక వర్గం జరుపుకోవాలని ఆయన కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటన పోరాటాలు క్రమంగా ఊబందుకుంటున్నాయని అన్నారు. ఉద్యోగ కార్మికులకు వారానికి ఐదు రోజులు 35 గంటలు పని ఉండాలని ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య (డబ్ల్యూ ఫ్ టీ యు) పిలుపు పై కార్మిక వర్గం పోరాడుతుందని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఆధునిక యంత్రాలు, కంప్యూటర్లు, రోబోలు, ప్రవేశించిన నేటి కాలంలో తక్కువ పనితో ఎక్కువ ఉత్పత్తి జరుగుతుంది కాబట్టి ఎనిమిది గంటల పనిని ఏడు గంటలకు తగ్గించి ఆరు రోజుల పనిని ఐదు రోజులకు తగ్గించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులలో సిఐటియు జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, దేశిని రవికుమార్,ఆకుతోట రాంచందర్, పుల్లా అశోక్, పెండ్యాల రవి, రజిత,సిహెచ్ రాజేశ్వరి, కే కల్పన, పల్లె రామన్న, ఏ యాకయ్య, బి సంపత్ లతోపాటు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.






# బయ్యారం మట్టి దొంగలపై అధికారుల చర్యలు శూన్యం..?

**-దొంగలను అందలమెక్కించడమే**

**అధికారుల లక్ష్యమా..?**

**-సాక్ష్యాలతో వార్తలు**

**ప్రచురించినా చర్యలు ఏవి**

బయ్యారం,ఏప్రిల్27,ప్రభాతవార్త:

మండలంలో గత ఐదారు రోజుల నుండి సొలంవారి కుంట, ఇతర కుంటలలో, చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తూ వేల క్యూబిక్ మీటర్ల మట్టిని గృహ వినియోగదారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఇతర అవసరాలకు వినియోగిస్తున్న అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మట్టి దొంగలపై అధికారులు చర్యలు తీసుకోరా లేక వీరి కనుసన్నల్లోనే ఈ



తతంగం అంతా జరుగుతుందా అనే సందేహాలు కలుగుతున్నాయి. అనేక నెలలుగా మట్టి దందా జరుగుతున్నా, వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలిస్తూ లక్షలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఘనులకు అధికారుల వద్ద అక్రమ మట్టి తవ్వకం దారులు పైరవీలు మొదలు పెట్టినట్లు మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణా దారులపై, మట్టి దొంగలపై చర్యలు తీసుకొని ప్రజాపరిపాలన పారదర్శక తతో జరుగుతుటన్నట్లు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై మైనింగ్‌శాఖ, మండల తహశీల్దారు విజయకు, బిజెపి పార్టీలు, ఇతర పిర్యాదులు చేసినా నేటికి పట్టించుకో కపోవడంలో ఆంతర్యం ఏంటని పలువురు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్, సంబందిత మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణా ఎంతమేరకు జరిగిందో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వాయిజర్ గా దోమల శ్రీనివాస్

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వాయిజర్ గా దోమల శ్రీనివాస్ ని నియమించి నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు సామల శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అడ్వాయిజర్ దోమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాటారం మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు గా పప్పుల లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా దుర్గం రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా బోడ రాజయ్య, ప్రచార కార్యదర్శిగా కోరాళ్ల రాజయ్య, కోశాధికారిగా అత్కూరి రవి, సహాయ కార్యదర్శిగా దుంపల రాజేశ్వరి తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఖాజా, మండలంలోని గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల ఆధ్వర్యంలో కోవ్వొత్తుల ర్యాలీ

కాటారం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ దోమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాటారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి బోడ రాజయ్య, శశి కుమార్, కొండయ్య ఉపాధ్యక్షులు దుర్గం రాజేశ్వరి, కాటారం మండల కారోబార్లు మరియు సిబ్బంది జమ్ము కాశ్మీర్లోని పాల్గంలో జరిగిన సంఘటనకు ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

## అరుణాచలం శివయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

నేడు తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలం శివయ్యను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో గిరి ప్రదర్శన చేసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి- శాలినిరెడ్డి, కూతురు అనన్యరెడ్డిలు పాల్గొన్నారు.



## మేడే వేడుకలను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



వచ్చే నెల 1న చేపట్టే మేడే వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట సిపిఐ కార్యాలయం వద్ద మండల నాయకులు ఎదురబోయిన సాంబయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా మేడేకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మునీశ్వర్ మాట్లాడుతూ ఎంతో మంది కార్మికుల ప్రాణత్యాగాలకు నిదర్శనం మేడే అన్నారు. అసంఘటిత కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కావున మేడే మేడే వేడుకల్లో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.రాజు, సిహెచ్ మల్లయ్య, పారగిల కుమార్, వీరస్వామి, సాంబయ్య, మహేందర్, సదయ్య, బండారి సత్యం, రాజు, సంపత్, ఉపేందర్, ఎండి.పాష తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభ కోసం యువత...

ప్రభాత వార్త ఏల్కతుర్తి

మండలంలోని చింతలపల్లి గ్రామంలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు 33 జిల్లాల నుండి ఎలుకతూర్తికి విచ్చేస్తున్న సందర్భంగా కెసిఆర్ రాక కోసం మండల కేంద్రంలోని దామెర చింతలపల్లి తదితర గ్రామాల యువతి యువకులు హాజరై సమావేశానికి ముందుగా హాజరయ్యారు కేసీఆర్ 25 సంవత్సరాల వేడుకలను మండల కేంద్రంలో రాష్ట్రం నలుమూలల నుండి మండల కేంద్రానికి రావడం ఆనందదాయకమని ఈ సందర్భంగా యువకులు అన్నారు...



## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె.

### బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

### కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానం

ఏప్రిల్ 27, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

హనుమకొండ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాలులో జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాల జిల్లా సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ పావని, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఎఐసిటియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నదని విమర్శించారు. కార్మికులు సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చి కార్మికులను కట్టు ఆధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక హక్కుల సంక్షేమాన్ని విస్మరించి 2025 26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని నేటికి 16 లక్షల 35 వేల కోట్లు రాయితీలు ఇచ్చారని , సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు.ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుక కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలియజేశారు.జిల్లాలోసంఘటిత ,అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు ,ఉద్యోగులందరూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రామ్మూర్తి, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కుసుమ శ్యాంసుందర్, ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు మైముదా, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు మంద భద్రయ్య, బిఆర్టియు జిల్లా నాయకులు నాయిని రవి, అధ్యక్షత వహించారు.ఈ సదస్సు లో మెట్టు రవి, బొట్ల చక్రపాణి, పుల్లా అశోక్, పెండ్యాల రవి, బొల్లారం సంపత్, కే. ఇంద్రారెడ్డి, మట్టెడ మొగిలి, సిహెచ్ రాజేశ్వరి, కే కల్పన లతోపాటు 150 మంది ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.



# రాయపర్తి మండలంలో కారు పార్టీ ఖాళీ

## రజతోత్సవ సభ రోజే కారుకు రామ్ రామ్ చెప్పిన కిష్టాపురం గ్రామస్తులు

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27*

కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్న నాయకులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అడుగులు నేడు తొర్రూర్ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో రాయపర్తి మండలం,కృష్ణపురం గ్రామానికి చెందిన,నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు,పలువురు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకీ చేరుతున్న వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు. బీఆర్ఎస్ పార్టీని వేడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఖి"గిర్క అశోక్, కెమ్మడి రమేష్, కొట్టం సంపత్,కొట్టం రామ్ రెడ్డి,గిరుకత్తుల హరీష్, కెమ్మిడి అరవింద్,జంపాల యాకయ్య, గుజ్జ మహేష్,చెవురబోయిన రాజు,ఎర్ర వెంకన్న"ఖి లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమల పట్ల ఆకర్షితులమై నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరీన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై ప్రజలు ఈ రోజు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు పనిచేస్తున్నారని,రానున్న స్థానిక సంస్థల ఏన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని,నాయకులు అందరూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమలను ప్రజలకు వివరించాలని కోరారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల పట్ల బి ఆర్ ఎస్ వైఖరి తెలియచేయాలి.

### .గోధుమలు కుమారస్వామి

### తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక..

*ఏప్రిల్ 27, ప్రభాతవార్త హాసన్పర్తి :*

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అద్వర్యలో అత్యవసర నిర్ణయం తీసుకుని హసన్ పర్తి లో ఉద్యమకారుల ఆద్వర్యలో ధర్నా చేయడం జరిగింది .బి ఆర్ ఎస్ సభకు పోయే జనాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల పట్ల కే సి ఆర్ తమ వైఖరిని తెలియచేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమార స్వామి బి ఆర్ ఎస్ పార్టీని కోరారు. ఈ ధర్నాలోతెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర నాయకులు గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేసిఆర్ చావు నోట్లో తలపెట్టి తప్పించుకున్నారు. తెలంగాణ నేనే తెచ్చిన అని గొప్పలు చెప్పుకుంటున్న ఎంతోమంది ఉద్యమకారుల త్యాగాలతోటి ఆత్మ బలిదానాలతో తెలంగాణ సాధించుకున్నాం. ఏర్పడ్డ తెలంగాణలో కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో ఉద్యమకారులను విస్మరించి తెలంగాణకు వ్యతిరేకంగ పనిచేసిన వారిని అందలం ఎక్కించి కళాకారులను గుర్తించక పోగ తెలంగాణ సాధించడం కోసం సర్వస్వం కోల్పోయిన ఉద్యమకారులను, కళాకారులను విస్మరించారు. తెలంగాణ లో వలసాంధ్ర పాలకుల మూతులు నాకిన వారిని పార్టీలో చేర్చుకొని అధికారం కట్టబెట్టి అందలమెక్కించారు, అసలైన ఉద్యమకారులను విస్మరించారు. బంగారు తెలంగాణ తెస్తానని ప్రజలకు ఉచిత పథకాలను అలవాటు చేసి అప్పుల తెలంగాణగా మార్చినారు. ఈనెల 27వ తారీకు ఆదివారం రోజున హనుమకొండలో తెలంగాణ 25 రజితోత్సవాలు జరుపుకుంటున్నారు. కానీ తెలంగాణ రాష్టం సిద్ధించడానికి కారణమైన ఉద్యమకారుల పట్ల మరియు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పట్ల తమ బి ఆర్ ఎస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం, లేనియెడల బి ఆర్ ఎస్ నాయకులను రానున్న రోజుల్లో గత ఎన్నికలలో జరిగిన అనుభవాలు ఎదురవుతాయని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక బి ఆర్ ఎస్ పార్టీకి తెలియ చేస్తున్నాం. ఈ అత్యవసర సమావేశానికి నవరత్న ఆనంద్ అధ్యక్షత వహించగా తెలంగాణ ఉద్యమనాయకులు మురళి నాయక్, అంకుశావళి, హాజీ, నవీన్, రామకృష్ణ, దార సూరి, రుద్రోజు నవీన్, గౌస్, ప్రవీణ్, మరో 10 మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా కొనసాగుతున్న క్రీడోత్సవాలు

*గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*

గూడూరులో నిర్వహిస్తున్న ధనరాజ్ స్మారక క్రికెట్ క్రీడోత్సవాలు ఆదివారం నాటికి నాల్గవరోజుకు చేరుకున్నాయి. క్రీడోత్సవాల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి తమ పేర్లు నమోదు చేసుకున్న జట్లు పోటాపోటాగా గెలుపు కోసం తలపడుతున్నాయి. రోజువారీగా పూర్తి చేసిన మ్యాచ్‌లలో ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులను గుర్తించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు బహుకరిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన క్రికెట్‌లో ఆరు టీములు తలపడగా వరంగల్ పిఎస్ టీం, గూడూరు మండల పరిషత్ కార్యాలయ టీం, నర్సంపేట కిరణ్ టీము విజయం సాధించాయి. ఈ టీముల్లో బాగా ఆడిన క్రీడాకారులు ప్రవీణ్, గణేష్, శేషులకు ఎంఓఎం బహుమతులు అందజేసారు. ఈ క్రీడోత్సవాలలో పాల్గొనేందుకు అటవీ గ్రామాల నుండి కూడా వచ్చిన క్రికెట్ టీమలలోని క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి నిర్వాహకులను, చూసేవారిని ఆశ్చర్యపరుస్తున్నారు. గూడూరు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ తనయుడు దివంగత ధనరాజ్ స్మారకార్థం లక్కీ సీజనల్ 2 టోర్నీ పేరుతో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఆదివారం ధనరాజ్ జయంతి కావడంతో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న ప్రాంతంలో ఆ వేడుక నిర్వహించారు. ధనరాజ్ చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులందరు క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో రమేష్‌నాయక్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గూడూరు నుండి ఎల్కతుర్తికి

*గూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*

ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ రజితోత్సవ సభకు గూడూరు నుండి కూడా ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు వాహనాల్లో జనం తరలివెళ్లారు. కాగా మండలం నుండి మొత్తం 18 బస్సులు, 15 డిసిఎంలు, 25 బొలేరో వాహనాలు, 5 కార్లలో 2500 మంది తరలి వెళ్లినట్లు బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు.







# సఫాయి మజ్దూర్ జాతీయ ఉపాధ్యక్షునిగా సోద రామకృష్ణ

*పరకాల ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)*

అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షునిగా సోదా రామకృష్ణ ఎన్నికైయ్యారు. శనివారం మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగిన ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయస్థాయి ఎన్నికల్లో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా ఉపాధ్యక్షునిగా సోదా రామకృష్ణ వాల్మీకి ఎన్నికైయ్యారు. ఆల్ ఇండియా ఉపాధ్యక్షునిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు చరణ్ సింగ్ ఠాగూర్ కి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ పర్ చా, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగార్థులు గ్రంథాలయం సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్

*పరకాల ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)*

ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌లను వెలువరించనున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు పరకాల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ సూచించారు. ఆదివారం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో వై ఫై సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉద్యోగార్థులతో పాటు, ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న యువత కూడా ఉచిత వై ఫై ని ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరండ్ల సంతోష్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, అలీ పరమేశ్వర్, దుప్పటి సదయ్య, మొగిలి ,సుధాకర్, సృజన్ కాంత్, పాఠకులు గుర్రం మల్లేశం, రాజేందర్, మహేష్, నూతన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు

*కొత్తగూడెం, ఏప్రిల్ 27 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# టోల్ ఫ్రీ నెంబర్, కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలి

### .జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.






**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రస్తుత వేసవిలో ధాన్యం అమ్మకాలలో రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు నెలకొని ఉంటే, వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా మేనేజర్, పౌర సరఫరాల శాఖ అధికారి కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నిర్ణీత వేళల్లో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ధాన్యం అమ్మకాలలో ఏమైనా సమస్యలు ఉంటే, కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపవచ్చని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని అన్నారు. ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులు ఉంటే సెల్ నెంబర్ : 9347416178 కు వాట్సాప్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని రైతుల సౌకర్యార్థం నెలకొల్పిన కంట్రోల్ రూమ్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# భారతీయ జనతాపార్టీ ములుగు జిల్లా కేంద్రంలో మన్ కీ బాత్ కార్యక్రమం

### వీక్షణ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

### జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం



**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** నరేంద్రమోడీ దేశ ప్రజలను ప్రాంతాలను, గొప్ప వ్యక్తుల గురించి భారతదేశ సంస్కృతి లను గుర్తించి ప్రతి నెలా చివరి ఆదివారం ప్రజలను ఉద్దేశించి మన్ కీ బాత్ కార్యక్రమం చేపట్టుడు మంచి కార్యక్రమం అని ఈ నెల 121 ఎపిసోడ్ లో కూడా అనేక ప్రముఖ వ్యక్తులు, ప్రకృతి కొరకు అనేక విషయాలు మాట్లాడుతూ, వేసవిలో చెట్ల నీడ చల్లదనాన్ని ఇస్తుంది. ఇది మనందరికీ తెలుసానికానీ గత కొద్ది రోజులలో దీనితో ముడిపడిన మరొక విషయం నా దృష్టిని ఆకర్షించిందనీ ప్రధాని మోదీ తెలిపారు. నేను మీ అందరినీ కోరేది ఏమిటంటే, భూమి ఆరోగ్యాన్ని కాపాడడానికి, వాతావరణ మార్పుల సవాళ్ళను ఎదుర్కోవ డానికి, మీ పిల్లల భవిష్యత్తుని సురక్షితం చేయడానికి చెట్లను తప్పక నాటాలని, ఎక్ పేడ్ మా కే నామ్/అమ్మ పేరుతో ఒక చెట్టు అని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ నగరంలో గత కొద్ది ఏళ్ళుగా డెబ్బై లక్షలకు పైగా చెట్లను నాటడం జరిగింది.!!!ఈ చెట్లు అహ్మదాబాద్ లోని గ్రీన్ ఏరియానుబాగా పెంచాయనీ అన్నారు. ఏప్రిల్ 26వ తేదిన మనం 1857లో జరిగిన విప్లవం తాలుకు గొప్ప వీరుడు "బాబు వీర్ కువర్ సింహ్ పుణ్య తిథి కూడా జరుపుకున్నామనీ తెలిపారు. బిహార్ కు చెందిన ఈ విప్లవవీరుడి వల్ల యావత్ దేశానికి ప్రేరణ లభిస్తుందనీ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్యా జవహర్ లాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి సూర్య దేవర విశ్వనాథ్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, ఏరువ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాసిందేవి పేట నుండి భారీగా తరలిన టిఆర్ఎస్ కార్యకర్తలు

*ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*



భారత రాష్ట్ర సమితి 25వ వసంతాల రజతోత్సవ కార్యక్రమానికి వరంగల్ సభ ఎలకతుర్తిలోని జరుగుతున్న టువంటి భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు.. ప్రకటించినటువంటి ఈ సభకు ప్రతి పల్లె నుండి భారీగా కార్యకర్తలు ఈ సభకు విజయవంతం చేయడానికి కార్యకర్తలు పాల్గొనాలని ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి మరియు ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మ్ నరసింహ రావు మరియు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆదేశానుసారంగా కాసిం దేవి పేట బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్ బీ ఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవరనేనిస్వామి రావు మరియు రామయ్య పల్లె గ్రామం కార్యకర్తలు రాంనగర్ తండా కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# ఎల్కతుర్తి బీఆర్ఎస్ బహిరంగ సభకు హెలికాప్టర్లో వచ్చిన కెసిఆర్......

### కాశ్మీర్లో జరిగిన మరణకాండ కు రెండు నిమిషాలు మోనం పాటించిన కేసీఆర్.

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రానికి వివిధ జిల్లాల నుండి రెండు గంటలకే కార్యకర్తలు చేరుకొని స్టేజిపై కళాకారుల ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఎండను కూడా లెక్కచేయకుండా కార్యకర్తలు హాజరయ్యారు కొన్ని కొన్నిచోట్ల తాగు నీటిని వేడిగా ఉండడంతో వాటర్ బాటిల్లను కార్యకర్తలు తిరస్కరించారు చల్లదనాన్ని కోరుకునే కార్యకర్తలు ఎక్కువ తాగలేకపోయా రు మజ్జిగ ప్యాకెట్లను చల్లగా ఉండడంతో కార్యకర్తలు మజ్జిగ వైపే మొగ్గు చూపారు దగ్గర కార్యకర్తలను అక్కడక్కడ తేనెటీగలు కుట్టడంతో పదిమంది వరకు గాయాలయ్యాయి . 6:40 వరకు కేసీఆర్ సభ స్థలాన్ని చేరుకొని ప్రత్యక్షంగా మాట్లాడే ముందు కాశ్మీర్లో జరిగిన మరణకాండ కు నిరసనగా రెండు నిమిషాలు మోనం పాటించాలని కార్యకర్తలకు సూచించగా మోనం పాటించి అనంతరం కేసీఆర్ కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చలేము ప్రజలే కూలుస్తారు కేంద్ర గిరిజనులను ఉచ కోత కోయడం అమానుషం ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి మావోయిస్టులతో చర్చలు జరపాలని అన్నారు కాంగ్రెస్ బిజెపి పై కేసిఆర్ ఫైర్ పోలీసులకు వార్నింగ్ పాలనపై కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు... ఎమ్మెల్సీలు గాని ఎమ్మెల్యేలు గానీ మాజీ ఎంపీలు గాని ఎవరు మాట్లాడకుండా నే కేసీఆర్ మాట్లాడడం కార్యకర్తలకు బాధ కలిగించిందని వచ్చిన కార్యకర్తలు మీడియా వివరించారు కొన్ని చోట్ల మీడియా ప్రతినిధులకు విఐపి లకు సభ స్థలంలో అవమానం జరిగినట్లు వీఐపీలు మీడియా మిత్రులు తెలియజేశారు సభ స్థలంలో సరైన విఐపి లకు మీడియా మిత్రులకు సరైన సౌకర్యాలు లేనందున కొంతమంది వెను తిరిగి వెళ్లిపోయారు. టిఆర్ఎస్ రజ లోత్సభ సభకు సానుకూలంగా స్పందించిన కార్యకర్తలు అక్కడక్కడ అసౌకర్యాలు కలిగించినట్లు కార్యకర్తలు తెలుపగా జనగాం ఘనపూర్ నుండి వచ్చే కార్యకర్తలకు దేవునూరు ధామేర. కార్యకర్తలను పోలీసులు ఆపడం వల్ల కార్యకర్తలు నిరుత్సాహానికి చెందగా అదేవిధంగా సిద్దిపేట్ ఏరియా నుండే వచ్చే కార్యకర్తలను ముల్కనూరు ఏరియాలోని ఆపడం వలన అక్కడినుండి కాలు నడకన రావడం వలన కార్యకర్త నిరుత్సానికి గురైనట్లు వారు తెలిపారు....

# ములుగు వార్త

## మల్లంపల్లిలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరించిన పాలెపు శ్రీనివాస్


*ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*



మల్లంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ25 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు చీదర సంతోష్ మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ జిల్లా నాయకులు నా రోజు హరినాథ్ శ్రీనివాసరెడ్డి యువజన నాయకులు చోటు మమ్మద్ రేణిగుంట్ల సురేష్, మొర్రి రాజుయాదవ్, ఏం పెల్లి శంకర్, బొమ్మ కంటి రమేష్, రాజయ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన కాకులమర్రి

*ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :*



టిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోనీ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమ్మరి లక్ష్మణరావు గులాబీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్, ములుగు మాది జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ పో రిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో పోటెత్తినభక్తులు

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 27** భక్తులతో మేడారం అంతాకిటకిలాడింది. పోటెత్తిన భక్తులతో జాతరలోని రోడ్లన్ని నిండిపోయాయి. ఎండతీవ్రత ఉండటంతో అల్లాడిపోయారు హ మినరల్ వాటర్ క్యాన్లు తెచ్చుకున్న వాల్లంతా దాహన్నితీర్చుకున్నారు గద్దెలపై మొక్కులు తీర్చుకునేందుకు వెల్లిన భక్తులు ఎక్కవకావడం, గద్దెలచుట్టు భక్తులరద్దీ పెరిగింది. అందెకాకుండా జాతరపరిసరాల్లో చెట్లకింద వంటావార్పు చేశారు. విడిదిగృహల్లో దిగినభక్తులు దేవతల మొక్కులను తీర్చుకుని మరుసటిరోజు తిరుగుపయనం అవుతున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో ఏజెన్సీ గ్రామాలు, పట్టణాలనుంచి వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మహిలభక్తులు పొరుగురాష్టాల రాజకీయ నాయకులు, మేడారం సందర్శించి మొక్కులు సమర్పించుకున్నారు. ఐటిడి ఏ క్యాంపుకార్యాలయం, జంపన్నవాగు కళ్యానకట్ట, గద్దెలప్రాంతం, చిలకలగుట్ట ఏరియాలలో రోడ్లన్నీ భక్తులతో నిండాయి. ఇదిలా ఉండగా మహజాతరకు ముందస్తుగా ఏర్పాట్లను చూస్తున్నారు .ప్రతీ ఆదివారం మేడారంలో భక్తులరద్దీ బాగాపెరగడం మూలంగా ఇక్కట్లుపడవలసి వస్తుంది. భక్తుల ఇబ్బందులను పట్టించు కునేనాథుడే కరువైనారని ఆరోపనలు వస్తున్నాయి. ఆదివారం రోజున భక్తులు ఎక్కువ కావడం మూలంగా దొంగలభయం పెరిగిందని భక్తులు ఆందోళన చెందుతున్నారు గతనెలలో ఆదివారం దొంగలు గద్దెల ప్రాంగణంలో చోరికిపాల్పడటం కలకలం రేపింది. పోలీసుల భద్రతా పెంచితె దొంగల భయం పోగొట్టినట్లుంది.

# కోర్టుకు హజరు కాని నిందితుడి కోసం పోలీసుల గాలింపు

*ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 27, ప్రభాత వార్త :*

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంకు చెందిన గోపి కిశన్ దాస్(26)(తండ్రి)ఆమర్‌దాస్,కులము బ్రహ్మణ (గ్రామం)చాకుదాన, మండలం సైలేదా,జిల్లా నదియా,రాష్ట్రం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి గతంలో ఏటూరునాగారంలో నివాసం ఉండేవాడు. 2017 సంవత్సరంలో అతని పై సీఆర్ నెం60/17, యూ/ఎస్ 498 ఏ, 306 ఐపీసీ ప్రకారం కేసు నమోదు అయినది ఈ వ్యక్తి ఆ కేసులో నిందితుడిగా ఉన్నాడు. అ కేసు విషయంలో ఈ వ్యక్తి కొర్టు వాయిదాలకు హజరు కాక పోవడంతో ములుగు జిల్లా సెషన్స్ కొర్టులో ఈ వ్యక్తి తేదిః28042025 రోజున హజరు కావాలని ఉత్తర్వులు జారీ అయినాయి. ఈ వ్యక్తి అచూకి గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నాము. ఈ వ్యక్తి అచూకి గుర్తించేందుకు గాను మరియు ఈ వ్యక్తి అచూకి తెలిసిన వారు 8712670090, 8712670091 అనే ఫోన్ నెండర్లకు సమాచారం ఇవ్వగలరు.ములుగు జిల్లా ఏటూరునాగారం



మండలంకు చెందిన గోపి కిశన్ దాస్(26), (తండ్రి)ఆమర్‌దాస్, కులము బ్రహ్మణ (గ్రామం)చాకుదాన, మండలం సైలేదా, జిల్లా నదియా, రాష్ట్రం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి గతంలో ఏటూరునాగారంలో నివాసం ఉండేవాడు. 2017 సంవత్సరంలో అతని పై సీఆర్ నెం60/17, యూ/ఏస్ 498 ఏ, 306 ఐపీసీ ప్రకారం కేసు నమోదు అయినది. ఈ వ్యక్తి ఆ కేసులో నిందితుడిగా ఉన్నాడు. అ కేసు విషయంలో ఈ వ్యక్తి కోర్టు వాయిదాలకు హజరు కాక పోవడంతో ములుగు జిల్లా సెషన్స్ కోర్టులో ఈ వ్యక్తి తేది:28042025 రోజున హజరు కావాలని ఉత్తర్వులు జారీ అయినాయి. ఈ వ్యక్తి అచూకి గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ వ్యక్తి అచూకీ గుర్తించేందుకు గాను మరియు ఈ వ్యక్తి అచూకీ తెలిసిన వారు 8712670090, 8712670091 అనే ఫోన్ నెంబర్ లకు సమాచారం ఇవ్వగలరు.




# కాకతీయ వాకర్స్ క్లబ్ సేవలు అమోఘం

*గోవిందరావుపేట ప్రభాత వార్త.*

ఆదివారం ఉదయం 6 సమయంలో ఈదుర గాలులు ఉరుముల మెరుపులతో వర్షం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ సమయంలో కాకతీయ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు రోజువారీగా వాకింగ్ పసర నుంచి మెద్దులగూడెం గుండ్ల వరకు వాకింగ్ కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఒకేసారి గాలి ఈదర గాలులు ఉరుముల మెరుపులతో వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. కమిటీ సభ్యులు వరి కేంద్రాలలో గాంధీ నగర్, పసర వరి కేంద్రంలో రైతులు వరి ధాన్యాన్ని దగ్గరికి చేసే క్రమంలో, ధాన్యం మొత్తం తడిసిపోతుందని, కాకతీయ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు అందరూ ఏకమై రైతులతో కలిసి వరి కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని దగ్గరికి చేశారు. అదేవిధంగా కాకతీయ వాకర్ వాకర్స్ కమిటీ సభ్యులు ఏప్రిల్ నెలలో ఈదురగాలులు ఉరుముల మెరుపులతో అకాల వర్షం వడగండ్ల వాన లు ఈ నెలలో మూడవ తేదీ, 11వ తేదీ, 17వ తేదీలలో భారీ వర్షాలు పడటం



వలన రైతులు చాలా నష్ట పోయారని, అకాల వర్షంతో వరి పంట పొలాలలో రాలిపోయాయని, కాస్త కోస్తా ఉన్న వరి ధాన్యాన్ని కోసి వరి కేంద్రాలలో ఆర బోసుకున్నారని అకాల వర్షం పడటం వల్ల రైతులు ఆగమైతారని వరి కేంద్రాల్లో 10 ఎకరాల ధాన్యాన్ని ఎండబోసారని, రైతులతో కలిసి వాకర్స్ క్లబ్ 65 మంది వరి ధాన్యాన్ని దగ్గరికి చేశారు. కాకతీయ వాకర్స్ క్లబ్ సభ్యులు, రైతుల ఆవేదన అర్థం చేసుకున్నారని, కాకతీయ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులను రైతులు గ్రామ ప్రజలు అభినందించారు.

# కష్టాలల్లో ఉన్న ప్రతి కార్యకర్త కు అండగా ఉంటాం..

**రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ శ్రీనివాస్.**

**ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 27, ప్రభాత వార్త :** కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తనతో కలిసి పనిచేసిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటానని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గంట ఠాగూర్ ను పార్టీ నాయకులతో కలిసి పరా మర్శించారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన కమిటీ యువ అధ్యక్షుడు ఠాగూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను పరామర్శించి రూ 7వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కష్టాలల్లో ఉన్న పార్టీలోని ప్రతి



కార్యకర్తను ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, సర్దార్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రియాజ్, తిప్పనపల్లి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి వాసం రాంబాబు, మండల యూత్ కోశాధికారి పొలం వెంకటేష్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# కాటాపురంలో బి ఆర్ ఎస్ ఆవిర్భావ వేడుకలు

**!!గ్రామాలలోబి ఆర్ ఎస్ వాల్ పోస్టర్ ప్రచారం,**

**కేసి ఆర్ సభకురావాలని పిలుపు,**

**నాయకులంతా కదిలి పల్లెలకు పయనం,**

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 27** మండలంలోని కాటాపురం ఏరియలో బి ఆర్ ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆదివారం ఆవిర్భావ వేడుకలను గనంగా నిర్వహించారు.రసందర్భంగా మాట్లాడుతూ వరంగల్ లో కెసి ఆర్ భహిరంగ సభకు తరలిరావాలని కోరారు.సీనియర్ నాయకులు దిడ్డిమోహన్ రావు ,సయ్యద్ హుస్సేన్ లక్ష్మినర్సు ఆద్వర్యంలో క్రాస్ రోడ్ లో గ్రామకమిటి ఆద్వర్యంలో జెండా ఎగురవేశారు. అంతకు మందు వాల్ పోస్టర్లు వావవాడల్లో ఇంటింటా కాటాపురం,ఎస్సీకాలనీ, ఐలాపుర్ కేసి ఆర్ కాలనీ,పెరకవాడ, పాతబస్టాండ్ క్రాస్ రోడ్ ఏరియాలలో ఈవాల్ పోస్టర్ల ప్రచారం చేశారు. కేసి ఆర్ సభకు పెద్దమొత్తంలో తరలివెల్లారు. నాయకులు తడిక హరీష్ ,దానుకనర్సింగరావు, బందెలతిరుపతి, బందెలసారయ్య, ఎన్ టి ఆర్ ,డీజిల్ సాంబయ్య, సాయిరిలక్ష్మీనర్సు, మేడిశెట్టి నర్సింహయ్య, నాయకులు, కార్యకర్తలు, పెద్దమొత్తంలో హజరయ్యారు



# తాడ్వాయిలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**,,!!పోస్టర్ ఆవిస్కరించిన మండల కమిటి**

**గ్రామకమిటి ఆద్వర్యంలో వేడుకలు.**



**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 27** మండలకేంద్రంలోని తాడ్వాయిలో బి ఆర్ ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామకమిటి ఆద్వర్యంలో ఈవేడుకలు నిర్వహించకరు. జెందిన ఎగురవేసిన అనంతరం మండల అద్యక్షుడు దండుగుల మల్లయ్య మాట్లాడుతు వరంగల్ లో జరిగే కె సి ఆర్ ఈ బి ఆర్ ఎస్ ఆవిర్భావ సభకు అందరు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలునిచ్చారు. మండల అద్యక్షుడు దండుగుల మాల్లయ్య ఈసందర్లంగా మాట్లాడుతు మండలం పరిదిలోని అన్నివర్గాల ప్రజలు అధిక సంఖ్యలో వెల్లాలని కోరారు ఈకార్యక్రమంలో మండలనాయకులు, సీనియర్ నాయకులు, దిలావర్ ఖాన్,ఇంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి పత్తిగోపాల్ రెడ్డి, మహ్మద్ రఫీక్, మేడారం నుంచి యూత్ మండల ప్రసిడెంట్ నరేష్ రెడ్డి, సిద్దబోయిన వసంతరావు, తదితరులు హజరయ్యారు

# స్వీయ రక్షణకు కరాటే శ్రేయస్కరం కరాటే మాస్టర్ అబ్బు

*ప్రభాతవార్త ఏటూరు నాగారం:*



మండల కేంద్రంలోని బాలికల గిరిజన జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ లో శిక్షణ అడ్వాన్స్‌డ్ కరాటే పోటీలను నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ అబ్బు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ జిల్లా కరాటే అధ్యక్షుడు సూర్య సహకారంతో సమ్మర్ క్యాంపు ఈ నెల 27 నుంచి 30 వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు మాస్టర్ తెలిపారు విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు ముఖ్యంగా ఆడపిల్లలకు స్వీయ రక్షణ సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేయాలని నేర్పించడం జరుగుతుందన్నారు. భోజన వసతి కల్పించామని తెలిపారు. కార్యక్రమం లో లీనివీ మల్లయ్య, మాస్టర్ లు హుస్సేన్, అమీర్, బాలకృష్ణ, ఇరుప రవి, సమ్మయ్య పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత.పసర ఎస్. ఐ. ఏ.కమలాకర్.

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



పసర పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ జిల్లాకు చెందిన సునీల్ అనే వ్యక్తి వరంగల్ నుండి మేడారం వెళ్తుండగా పసర సమీపంలో ఆపిల్ ఐఫోన్ స్మార్ట్ మొబైల్ గత 6 నెలల క్రితం, తన ఫోన్ పడిపోవడంతో పసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సి,ఈ, ఐ,ఆర్.పోర్టల్ లో ఆప్ ఆపరేటర్ కానిస్టేబుల్ రతన్ సింగ్ బాధితుడి వివరాలు నమోదు చేసి బ్లాక్ చేయగా, తాజాగా టెక్నాలజీ ద్వారా ఫోను గుర్తించి ఆదివారం బాధితుడికి పసర ఎస్, ఐ. అచ్చు కమలాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ, ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్న దొంగతనానికి గురైన అట్టి ఫోన్ వివరాలను సి ఈ ఐ ఆర్ లో నమోదు చేయాలన్నారు. త ద్వారా ఫోను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్ లు అనుమానిత వస్తువులు ఇతర విలువైన వస్తువులు దొరికితే పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**...బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాజుగౌడ్**



**గట్టుప్పల్,27ఏప్రిల్,ప్రభాతవార్త:** పహల్గామ్‌లో పర్యాటకులపై దాడిచేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బిజెపి కిసాన్ మోర్చా గట్టుప్పల్ మండల అధ్యక్షుడు వీరమల్ల రాజుగౌడ్ డిమాండ్ చేశారు. పర్యాటకులను కాల్చి చంపడం మానవత్వానికి విరుద్ధమైన ఘాతుక చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటువంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఉగ్ర వాదాన్ని అంతమొందించాలని, ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్

- బిఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్
- వరంగల్ అంతా గులాబీ మయం
- జోష్ లో గులాబీ శ్రేణులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

బి ఆర్ ఎస్ (టి ఆర్ ఎస్) స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వరంగల్ సమీపంలో ఉన్న ఎలుకతుర్తి దగ్గర ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభ సక్సెస్ అయింది... మండు వేసవిలో మండుతున్న ఎండను లెక్కచేయకుండా ఉదయం 11 గంటల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు తండోప తండాలుగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. కేసీఆర్ ప్రసంగాన్ని వినేందుకు జిల్లా నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారు. ఈసారి సభకు వినూత్నంగా కొంతమంది ఎడ్లబండ్లు మరి కొంతమంది ప్రభ బండ్లతో రావడం ప్రత్యేక ఆదర్శంగా నిలిచాయి. పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అతిపెద్ద ప్రభ బండి తో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సభకు చేరుకున్న అశేష జనవాహినికి కళాకారులు తమ ఆట పాటలతో జోష్ నింపారు.. మధ్యాహ్నాం రెండు గంటల వరకే సభ ప్రాంగణం జనాలతో కిక్కిరిసిపోయింది బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవితల తోపాటు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, తదితరులు సభ ప్రాంగణానికి మూడు గంటల వరకే చేరుకున్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ( కే సి ఆర్) సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

### సాయంత్రం ఏడు గంటలకు కెసిఆర్ ప్రసంగం ప్రారంభం...

సాయంత్రం 6 గంటలకు హెలికాప్టర్ ద్వారా సభ ప్రాంగణానికి సమీపానికి చేరుకున్న కేసీఆర్ రాత్రి 7 గంటలకు సభ వేదిక మీదకి చేరుకున్నారు. కెసిఆర్ ప్రసంగం ప్రారంభానికి ముందు మాజీ మంత్రి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు స్వాగతం పలికారు.. అనంతరం కెసిఆర్ ప్రసంగం సరిగ్గా ఏడు గంటలకు ప్రారంభమై ఏడు 54 నిమిషాలకు ముగిసింది.. కెసిఆర్ ప్రసంగిస్తున్నతసేపు సీఎం సి ఏం అని బి ఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేయడంతో కెసిఆర్ వారిని వారించారు..

### ట్రాఫిక్ జామ్ తో జనం ఇబ్బందులు..

సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎలుకతుర్తి కి వెళ్ళే దారుల మీద భారీగా ట్రాఫిక్ జామైంది... సభకు వచ్చే ప్రజలు కాకుండా వ్యక్తిగత పనుల కోసం వరంగల్ కు వచ్చిన ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.. దాదాపు 1000 మంది పోలీసులు 2000 మంది వాలంటీర్లు కృషి చేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు...

# రజతోత్సవంలో పండని ప్రసంగం..







హన్మకొండ బ్యూరో, ఏప్రిల్ 27, ప్రభాత వార్త:

బీఅర్ఎస్ రజతోత్సవ సంబరాలు ఆర్భాటాలకె పరిమితమైంది. బీ అర్ ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రసంగం బీ అర్ ఎస్ శ్రేణుల్లో అంతా ఉత్సాహాన్ని నింపలేదు.ఒక వైపు ఇటీవల కాశ్మీర్ లో ఉగ్ర వాదుల దాడి, మరోవైపు అకాల వర్షాల కారణంగా రైతుల బాద పట్టనట్టు వ్యవహరించడం సభలో కేసీఆర్ ప్రసంగం అంతా ఊపు ఇవ్వలేదు.దేశంలో పహల్గామ్ ఉగ్రదాడి ఎంతటి విషాదాన్ని మిగిల్చిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీని కారణంగా దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురవుతోంది. 27 మంది అమాయక టూరిస్టులు అనవసరంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో దేశం శోకసంద్రంలో మునిగిపోయింది. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం రజతోత్సవం సంబరాలకు సిద్ధమయ్యారు. దేశంలోని అన్ని పార్టీలు సంతాపాన్ని ప్రకటించడమే కాక, కార్యకలాపాలను సైతం నిలిపివేశాయి. మరి బీఆర్ఎస్ మాత్రం ఇంతటి శోక సమయంలో కూడా తమ రజతోత్సవ వేడుకలు కొనసాగించడానికి పూనుకున్నారు అని విమర్శలు ఉన్నాయి. స్థానిక బీ అర్ ఎస్ నాయకుల తీరు పై సర్వత్రా విమర్శలు వెల్లువేత్తయి.

ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుకలు ఓరుగల్లులో భారీ సభకు ఏర్పాటు ప్రజలకు అసలు సహించలేదు.దీంతో ఓరుగల్లులో జరిగిన బీఆర్ఎస్ సభ దేనికోసమో బీఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని పలువురు రాజకీయ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఏం మేలు చేశారని ఉత్సవాలు జరుపుకుంటున్నారని ఏకి పారేసారు. ఉగ్రదాడితో దేశం మొత్తం శోకసంద్రంలో ఉందన్న సోయి కూడా లేకుండా ఉత్సవాలు జరుపుకోవడానికి సిద్ధం కావడం చాలా సిగ్గుచేటని ఆవేశం వెల్లగక్కారు.

సోషల్ మీడియాలో నెటిజన్లు సైతం ఇదే ప్రశ్న వేస్తున్నారు. పదేళ్ల పాలనలో వరంగల్‌కు మీరు ఇచ్చిన హామీల్లో ఏం చేసారో చెప్పాకే వరంగల్‌లో అడుగుపెట్టాలని డిమాండ్ చేసారు. దేశమంతా శోకంలో ఉంటే వారికేమో సంబరాలు కావల్సి వచ్చాయా అంటూ మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజకీయాలకు ఇది సమయం కాదని ఇంకొందరు సూచిస్తున్నారు.



**బీఆర్ఎస్ సంబరాలను వెక్కిరించిన ప్రజలు ...**

**ఉగ్రదాడి మిగిల్చిన శోకం...**

**అకాల వర్షాల జోలికి పోనీ బీ అర్ ఎస్...**

**ఏకి పారేస్తున్న నెటిజన్లు...**

# రజతోత్సవం మూగ జీవుల పాలిట శాపం..




హన్మకొండ బ్యూరో, ఏప్రిల్ 27. ప్రభాత వార్త.

బీ అర్ ఎస్ పార్టీ ప్రతిష్ట కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రజతోత్సవం సభ నిర్వహణ మూగ జీవుల పాలిట శాపమైంది. ఈ నెల 27 న హన్మకొండ లో ఎలుకతుర్తి మండలం లో తలపెట్టిన రజతోత్సవ సభకోసం సూర్యాపేట జిల్లా నుండి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఎడ్ల బండి యాత్ర ప్రారంభం చేసారు.రెండు రోజులుగా సూర్యాపేట జిల్లా నుండి హన్మకొండ జిల్లా వరకు 2 రోజులుగా నడిచింది.అక్కడ ప్రతి జిల్లాలో బీ అర్ ఎస్ నాయకులు ఎడ్ల బండ్ల ముందు ఫోటోలకు ఫోజులు ఇస్తూ మూగ పశువులను అరిగోసకు పాల్పడ్డారు.ఏకంగా ఒక మగ జీవి ప్రాణం పోయిందని తెలిసింది. బారి వాహనం డీ కొట్టడంతో అట్టి పశువు చనిపోయినట్టు సమాచారం.కనీసం పశువులకు ఎక్కడ నీరు అందింక,పశు గ్రాసం పెట్టకుండా బారి ర్యాలీ నిర్వహించారూ. ప్రతి ఒక్కరు మీడియా ముందు కనపడానికి ప్రయత్నం చేశారు.కనీసం పశువుల గోస అర్ధం చేసుకోలేదు..

**సూర్యాపేటలో ప్రారంభం అయిన ఎడ్ల బండ్ల యాత్ర..**

**రాష్టం మొత్తం మీడియాను ఆకర్షించే ప్రయత్నం..**

**ఎడ్ల బండ్ల ముందు ఫోటోలకు ఫోజులు...**

జనగామ వార్త

## కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం

బచ్చన్నపేట, ఏప్రిల్27, ప్రభాతవార్త:



అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. మండలంలోని కొన్నె గ్రామంలో ఆదివారం పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను ఐదు వేల రూపాయలు కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్ల సిద్ధిరాములు యాట రామచంద్రయ్య, కుర్నా కనకయ్య, తేలు శ్రీనివాస్, ఇటికాల అభినయ్, పసుల రమేష్, పసుల కనకయ్య, పరశురాములు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి యజ్ఞం

తరిగొప్పుల, ఏప్రిల్ 27, ప్రభాత వార్త :



శ్రీ సరస్వతి క్షేత్రము అనంతసాగర్ ,బ్రహ్మశ్రీ అష్టకాల విద్యా మనోహర్ శర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ఓంకార్ ట్రేడర్స్, తుమ్మలపల్లి స్వప్న శివకుమార్ 502 వ శ్రీ సరస్వతి యజ్ఞంను స్థానిక శివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ, స్వస్తి వాచనము, కలశ స్థాపనము, దేవి చతు శష్ట్యోపచార పూజ, సుహాసిని పూజ, 10 గంటలకు మంత్ర హవనము, తదనంతరం పూర్ణాహుతి కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తరలిన గులాబీ శ్రేణులు

రఘునాథపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:

టిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు రఘునాథపల్లి మండలంలోని గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను వై కుమార్ గౌడ్ ఎగరవేశారు. అంతకుముందు గబ్బేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ గంగవరపు శ్రీధర్ వారి అనుచరులు ,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య వారికి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ....రాబోవు కాలంలో మీ అందరికీ తగు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీలో సముచిత స్థానం కల్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్ మండల కన్వీనర్ ఎం. విజయ్ గూడ కిరణ్, ఎడ్ల బాలరాజు, దుబ్బాక హరీష్, మండల ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# భారీగా తరలిన గులాబి శ్రేణులు

బచ్చన్నపేట, ఏప్రిల్27 ప్రభాతవార్త:



బచ్చన్నపేటలో అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించిన బి.ఆర్ ఎస్ నేతలు టిఆర్ఎస్ రజితోత్సవ సభకు బచ్చన్నపేట మండలం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఆదివారం బస్సుల్లో ప్రైవేట్ వాహనాల్లో కార్లలో నాయకులు కార్యకర్తలు తమ నేత ప్రసంగం వినేందుకు సభ తిలకించేందుకు ఉద్యమ స్ఫూర్తితో కదిలారు. బచ్చన్నపేట ప్రధాన చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద కాళోజీ నారాయణరావు, జయశంకర్ సార్ల విగ్రహాలకు, అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు అనే మాటకు మోసపోయిన తెలంగాణ ప్రజలు ఏడాదిన్నర కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పూర్తి వ్యతిరేకత ఏర్పడిందన్నారు. తమ నేతను కాదనుకొని కాంగ్రెస్కు అధికారమిచ్చి చాలా తప్పు చేశామని రైతులు ప్రజలు మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అందుకే సభకు ప్రతి పల్లె నుంచి వేలాదిగా కార్యకర్తలు నాయకులు వచ్చారని తెలిపారు. నియోజకవర్గ ఎంఎల్ఏ డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఆయన చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ పూర్ణచందర్, వైస్ ఛైర్పర్సన్ మద్దికుంట రాధా, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, దూడల కనకయ్య, మండల నాయకులు వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్రెడ్డి, జితేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, కొండి వెంకటరెడ్డి ,శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరేందర్, షబ్బీర్, జావిద్, సిద్దిరాం రెడ్డి, నరసింహులు, భాస్కర్, శ్రీనివాస్ గౌడ్, కోనేటి స్వామి, ముసిని రాజు గౌడ్, సిద్ధారెడ్డి, ఫిరోజ్, వంగాల, శ్రీకాంత్ రెడ్డి, దస్తగిరి, కైసర్, బిక్షపతి, ప్రకాష్, శ్రీధర్, మల్లేష్, హరి ప్రసాద్, కరుణాకర్, గన్నేపల్లి కరుణాకర్, అజీమ్, ఆజాం, రాజనర్సు, అనిల్ రెడ్డి, నర్సిరెడ్డి, శివకుమార్ గౌడ్, , బాలచందర్, కనకయ్య, తిరుమల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపు తప్పి యువకుడు మృతి

రఘునాథపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



బైకు అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కోమల టోల్ ప్లాజా వద్ద సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లాలోని గోకినపల్లి, గ్రామానికి చెందిన గుంజులూరి ఉదయ్ ( 24) టి ఎస్ 08బీవి8394 తన బైక్ వరంగల్ నుండి హైదరాబాద్కు అతివేగంతో కొమళ్ల టోల్ప్లాజా సమీపంలోని అమరా హోటల్ వద్దకు చేరుకోగా, ఒక బైక్ను ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించినప్పుడు అదుపు తప్పి జాతీయ రహదారి రెయిలింగ్కు తల ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని అతని తల్లిదండ్రులకు తెలియజేసి, మృతదేహాన్ని జనగాం ప్రభుత్వ ఆసుపత్రి తరలించామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లుఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు.

## రాజతోత్సవ సభకు తరలిన కార్యకర్తలు

నర్మెట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



నర్మేట మండలంలోని పలు గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి. ఈ సందర్భంగా హనుమకొండ ఎలుకతుర్తిలో జరిగే 25వ రజిత ఉత్సవ సభకు భారీగా జనం తరలి వెళ్లారు.

## మాకుల జాతర విజయవంతానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు

మరిపెడ,ఏప్రిల్27,ప్రభాతవార్త:



శ్రీ మాకుల వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని విజయానికి కృషిచేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు దేవస్థాన ఈవో కలకోట వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారంతో విజయవంతం చేశామని, జాతర ఏర్పాట్లు, నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. విధి నిర్వహణలో సహకరించిన పోలీస్శాఖ, మున్సిపల్, రెవెన్యూ, ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయాశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతం చేసినట్లు తెలిపారు.

## ఎంపీ చామలను కలిసిన పెంబర్తి కాంగ్రెస్ నాయకులు

జనగామ రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆదివారం జనగామ మండలం పెంబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెంబర్తి గ్రామంలో రెండవ యూటర్న్ గురించి, చీటకోడూర్ రైట్ కెనాల్ గురించి వివరించడం జరిగిందన్నారు. దీనికిగాను ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎల్ అండ్ టి జాన్ రెడ్డితో మాట్లాడడం జరిగిందని దానికి వారు స్పందించినట్లు తెలిపారు. అలాగే చిటకోడూరా మెయిన్ రైట్ కెనాల్ గురించి హైకోర్టు లయారు రజనీకాంత్ రెడ్డి మాట్లాడగా నిని మంగీలాల్ తోటి మాట్లాడడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రుసిద్దులు, జనగామ ఏఎంసి డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి, బండ వీరస్వామి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంబాల సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండికోట మహేష్, బండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్న సిఐ దేవేందర్

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్27,ప్రభాతవార్త:

వరంగల్ టాస్క్ఫోర్స్ విభాగంలో గతంలో విధులు నిర్వహించిన సిఐ పెండ్యాల దేవేందర్కు మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకోవడం సంతోషకరంగా ఉదన్నారు. యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా మత్తుపదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవివ్యత్తుకు బాటలు వేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. సిఐ పెండ్యాల దేవేందర్కు రివార్డు రావడంతో పలువురు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.



# రజతోత్సవ సభకు భారీగా తరలిన గులాబి శ్రేణులు

<u>*నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*</u>

బిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు నర్సంపేట పట్టణం నుంచి బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో బయలుదేరారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించి పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వెన్నముద్దుల శ్రీధర్‌రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మండల శ్రీనివాస్, నాగిశెట్టి ప్రసాద్, శివరాత్రి స్వామి, పుల్లూరుస్వామి, పిండి వెంకటేశ్వర్లు, దేవోజు సదానందం, వార్డు అధ్యక్షుడు సాలయ్య, బీరం నాగిరెడ్డి, బాబు, నాయిని వేణు, పైసా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా తరళిన బిఆర్ఎస్ శ్రేణులు. ఆదివారం దుగ్గొండి మండల కేంద్రంలో టెంకాయ కొట్టి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని 34 గ్రామాల నుండి బస్సులు, టాటా ఏసీలు, మినీ బస్సులు, కార్లల్లో కార్యకర్తలు, నాయకులు, భారీగా తరళివెళ్లారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరవుతారన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, నాయకులు, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మేర్గు రాంబాబు, గుండెకారి రంగారావు, ఊరటి మైపాల్‌రెడ్డి, శంకేషి కమలాకర్, ఊరటి రవి, పిండి కుమారస్వామి, మడతలపాటి కుమార్, సింగతి రాజన్న, నగనబోయిన తిరుపతి, తోటకూరి రాజు, కామిశెట్టి ప్రశాంత్, కూస రాజు, బిక్షపతి, సుధాకర్, వెంకటేశ్వర్లు, కూస సుమన్, ప్రమోద్‌కుమార్, బూర్గు అశోక్, ముదురకోల కృష్ణ, బండి జగన్నాథం, ఇట్టబోయిన స్వామి, మధు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, రవీందర్‌నాయక్, ఆరె జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ఆ పార్టీ శ్రేణులు తరళివెళ్లారు. వరంగల్ పట్టణ సమీపంలో ఏర్పాటు చేసిన సభ కోసం మండలం నుండి వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు, నాయకులు తరళిరాగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న జెండా ఊపడంతో వారంతా తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.రఫి, తూటి శ్రీనివాస్, హంస విజయరామరాజు, కొండవీటి ప్రదీప్‌కుమార్, సుదర్శన్, రవి, నరేందర్, కిష్టయ్య, మల్లయ్య, సాంబయ్య, రమేష్, కిషోర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

నెక్కొండ మండలంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించి రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, పాక్స్ మాజీ చైర్మన్‌లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాటోతు రమేష్నఆయక్, తోట సాంబయ్య, దాసరి శ్రీనివాస్; బొడ్డుపల్లి రాజు, మాజీ సర్పంచ్ బక్కి రాజమ్మ, సాంబయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని నియంత్రించాలి

**-కొవ్వత్తులతో నివాళ్లర్పించిన**

**బీసీ రాజ్యాధికార సమితి నాయకులు**

<u>*నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*</u>



కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ పర్యటక ప్రాంతాల్లో భద్రతను మరింత కఠినతరం చేసి ఉగ్రవాదుల దాడులను నియంత్రించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి మంజుల రాజేందర్‌గౌడ్‌లు అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం రాత్రి పహల్గామ్ పర్యటకులపై ఉగ్రమూకల దుశ్చర్యకు నిరసనగా, 28మంది మరణించిన పర్యటకులకు ఆత్మశాంతి చేకూరాలని కొవ్వత్తులతో శ్రద్దంజలి ఘటించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్‌లోని స్థానిక యువత మద్దతుతో లష్కర్ ఏతోయిబా, అర్కత్ ఉల్ ముజాహిదీన్, జేషే మొహమ్మద్ వంటి ముష్కర గుంపులను ఏరివేయాలన్నారు. ఇందుకు వేలి ముద్రలు, ఫేస్ రికగ్నిషన్ లంటి సాంకేతికతను విస్తృతంగా వాడాలని కోరారు. కొండా శ్రీశైలం మాట్లాడుతూ భారత దేశానికి ఆనుకొని ఉన్న దేశాలతో పటిష్ట ఫెన్సింగ్‌ను నిర్మించాలన్నారు. ప్రపంచ దేశాల మద్దతుతో పాకిస్తాన్, తీవ్రత సంస్థలపై ఉక్కుపాదం మోపాలని ప్రధానిని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరిస్వామి, మున్నూరుకాపు సంఘం టౌన్ అధ్యక్షులు గట్టు ఆనంద్, కొండి సుధాకర్, ఓదెల విజయ్, రామగిరి రవి, తోట సృజన్, నానబోయిన మహేష్, రామగిరి నాగరాజు, ఓదెల రవీందర్, బంధరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సమ్మేళనం నా దేశం

**-ఉగ్రవాదాన్ని తరిమికొట్టేందుకు ఏకమవుదాం**

**-ఫాస్టర్ రెవ.ఈ.పి.ప్రసాద్**

<u>*నల్లబెల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*</u>

రకరకాల పూలతో అల్లిన దండవలె సర్వమత సమ్మేళనం మన భారతదేశమని, ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ప్రతి ఒక్కరం ఏకమవుదామంటూ నల్లబెల్లి మండల కేంద్రంలోని సీఎస్ చర్చి ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలి నిర్వహించి జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ ఘటనలో మృతి చెందిన వ్యక్తులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం కొవ్వత్తుల ర్యాలీ చేపట్టారు. ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వ్యక్తుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ చర్చి ఫాస్టర్ రెవ.ఈ.పి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని మతాలను ఏకం చేసి మనుషులమంతా ఒక్కటే అని చాటిన ఏకైక లౌకిక దేశం భారతదేశమని ఈ నా దేశంలో మతాలు వేరైనా మా అభిమతం ఒక్కటేనని దేశంపై ఉగ్రవాదులు కన్నెత్తి చూసిన దాడులు చేసిన అందరం ఏకమై ఆ ఉగ్రవాదులను అంతమొందించేందుకు ప్రతి భారతీయుడు సైనికుడిలా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చి కార్యదర్శి నాగెల్లి ప్రకాష్, కోశాధికారి కనకం నవీన్, మహిళా కార్యదర్శి నాగెల్లి పావని, యూత్ కార్యదర్శి కొండె అశోక్, సభ్యులు స్థానిక మాజీ ఎంపిటిసి జన్ను జయరావు, కనకం భరత్, శ్రీకాంత్, కన్ని, సంయుక్త రాణి, శ్రీలత, అనూష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి

<u>*దుగ్గొండి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*</u>



గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12 నుండి తెలంగాణ రైతాంగ సాయుద పోరాటయోదుడు ఎంసిఐయు వ్యవస్థాపక నేత అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు మచ్చాపూర్ స్థూపం వద్ద ప్రారంభ సభ జరుగుతుందన్నారు. అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమన్నారు. ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శం, రాజకీయలకు వన్నె తెచ్చిన త్యాగదదనులన్ని చట్ట సభల్లో ప్రజాప్రతినిధులు ఎల వ్యవహరించాలో ఆచరించి చూపి వన్నె తెచ్చిన మహోన్నత నేత అని అన్నారు. నర్సంపేట కేంద్రంగా మలిదశ భూపోరాటం ప్రారంభమైందని జిల్లా వ్యాప్తంగా విస్తరించి లక్షలాది ఎకరాల భూపంపిణి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, మాజీ సర్పంచ్‌లు ఎండి హుస్సేన్, గీసపాక కొమురయ్య, నాయకులు పేరబోయిన ఐలోని, గటికె కోటేశ్వర్, సిరిబొమ్మల భాస్కర్, లాల్‌మహ్మద్, సిరిబొమ్మల సుధాకర్, లాసాని బాబురావు, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



<u>*నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*</u>

పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో 2010-2011 పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయునీలను శాలువాతో సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను పాఠశాల తరగతి గదులను తిరిగి నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత తమ స్నేహితులనందరిని కలువడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు అరుణకుమారి, నాగమణి, రాజమణి, అయేషాసుల్తానా, వనిత, జయశ్రీ, గ్రీస్, సునీత, పద్మలు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ టిఆర్ఎస్ !!!

**తెలంగాణ ప్రజల కోసం నిరంతరం శ్రమించింది టిఆర్ఎస్!!!**

**బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే, గండ్ర జ్యోతి!!!**

**రజతోత్సవ సభకు సరైన టిఆర్ఎస్ శ్రేణులు**

*భూపాలపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీ, పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ, ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రమే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండలాలు, గ్రామాలలో పార్టీ ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అదే విధంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు జంగేడు, సెగ్గంపల్లి, రెడ్డి కాలనీ, అంబేద్కర్ సెంటర్ లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత ఎవరైతే మీకు పరిపాలన రాదు అని హేళన చేసిన వాళ్లచే ముక్కున వేలేసుకునేలా పరిపాలన చేసి చీకట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకొచ్చి పక్క రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైన పరిపాలన చేసుకున్నామన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కిందని అన్నారు. కేసీఆర్ చేసిన పదేళ్ల పాలన జన రంజకంగా సాగిందని, గత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా 15 మాసాలుగా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో పేదలకు పెన్షన్లను పెంచుదామని, అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు ఇస్తామని, రైతు భరోసాను పెంచుతామని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్షకు అదనంగా తులం బంగారం ఇస్తామని ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి ఇప్పటివరకు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేవలం కెసిఆర్ ను విమర్శించడం కోసం మాత్రమే రేవంత్ సర్కారు పనిచేస్తుందని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దృష్టి సారించడం లేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని ఇప్పటికివ్వుడు తెలంగాణలో ఎన్నికలు జరిగితే టిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అనుబంధ సంఘాలతో పాటు కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తెలంగాణ జాగృతి చెందిన నాయకులతో పాటు జిల్లా నలుమూలలకు చెందిన నాయకులు కార్యకర్తలు, సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

జయశంకర్ వార్త

## పర్యాటకుల పై దాడి పట్ల ఖండన

*భూపాలపల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త*



జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం లోనే పహాల్గాం ప్రాంతంలో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కట్టా రామచంద్రమూర్తి అధ్యక్షత వహించగా జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పట్ల తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి దారుణానికి పాల్పడడం హేయమని అన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, ఉపాధ్యక్షులు గాదం పోచయ్య, అసోసియేషన్ అధ్యక్షులు అడపా రాజయ్య , కోశాధికారి లావుడియా రాము నాయక్, నాయకులు ఠాకూర్ విక్రమ్ సింగ్, పుప్పాల రాజయ్య , రవీందర్ రెడ్డి , లక్ష్మణరావు , రామన్న, జరుపుల దన్ సింగ్ నాయక్, అంకమ్మ ,బండి రాజమౌళి, నారాయణరెడ్డి, మధుపాల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో ఘనంగా బి.ఆర్.ఎస్ రజితోత్సవ వేడుకలు

*గణపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ఆవిర్భావ రజితోత్సవ వేడుకలను పురస్కరించుకొని చెల్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరి.శ్రీనివాస్.. మాజీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో పార్టీ జెండాను ఎగరవేశారు.. ఈ సందర్భంగా చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి.మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధూకర్ మాట్లాడుతూ గులాబీ జెండాతెలంగాణ ప్రజలకు అండ అని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కారు చీకట్లో నరకం అనుభవిస్తున్న ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతాళ లోకానికి పాతి పెట్టడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యంమని అన్నారుఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాందాస్.రాజు మాజీ ప్రజాప్రతినిధులు దాసరి.రవీందర్ ఎండి.రజియా, కళ్లెపు.రవీందర్ దాసరి.సంపత్ పిన్నింటి.శ్రీనివాసరావు తెలంగాణ ఉద్యమ నాయకులు కోల.రవీందర్ గౌడ్ పొన్నం.రమేష్ దొగ్గేల.సుధాకర్ దొగ్గేల.దేవేందర్ పార్టీ నాయకులు.. బొప్పనపల్లి.రాజయ్య, చెన్నూరి. రమేష్, శ్రీనివాసరావు, ఆటో లంబడి.శీను, అల్లూరి.కుమార్, ముల్కనూరి. యాదగిరి, కేటీఆర్ యువసేన నాయకులు.. పిన్నింటి. మణిదీప్ రావు యువజన నాయకులు.. గౌడ శ్రీను, దుప్పటి.ప్రవీణ్, చెన్నూరి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

**రజితోత్సవ సభకు బయలుదేరిన నాయకులు ..**

బీఆర్ఎస్ రజితోత్సవ ఛలో వరంగల్ సభకు చెల్పూర్ 3వ వార్డు గ్రామ మహిళలు ప్రజలు కార్యకర్తలు పార్టీ నాయకులు చెల్పూర్ మాజీ ఎంపీటీసీ చెన్నూరి.రమాదేవి మధుకర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నూరి.రమేష్, బామర్లపల్లి. కుమార్, ఆర్ల.శంకర్, పులిరావు.సమ్మయ్య, చెన్నూరి. వెంకటరమణ, కూరాకుల. ప్రశాంత్ నర్సయ్య, రాజు, రాజయ్య, రవిచంద్ర, సురేష్, శ్రీకాంత్ భరత్ రాజు తదితరుల ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు .



## గులాబి పార్టీ సభకు తరలిన జనం

*బయ్యారం,ఏప్రిల్27,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ నందు జరిగే సభకు కార్యకర్తలతో వెళ్తున్న బస్సులను ఎం.పి వద్దిరాజు రవిచంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, దిండిగల రాజేందర్, బయ్యారం మండల పార్టీ అధ్యక్షుడు తాత గణేష్, జిల్లా, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేయెద్దంటూ ఎస్సై కౌన్సిలింగ్

*బయ్యారం,ఏప్రిల్27,ప్రభాతవార్త:*



లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని ఎస్సై తిరుపతి తెలిపారు. ఆదివారం వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో మండలంలో మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనింగ్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పిల్లలు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. మోటారు డ్రైవింగ్ యాక్ట్ చట్టం ప్రకారం 18సంవత్సరాల లోపు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే ఎటువంటి ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కాకుండా వారి భవిష్యత్తు కాపాడాలని కోరారు. మీ పిల్లలకు వాహనాలు ఇవ్వడంతో ప్రమాదాలకు గురైతే కాళ్లు చేతులు విరగడంతో పాటు ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్ళు దేవాలయానికి వెండి నందుల బహూకరణ

*గణపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన ఓసి త్రీ లో సింగరేణి ఉద్యోగి గా పనిచేస్తున్న పున్నబోయిన కుమారస్వామి, లావణ్య, వేల్పుల గట్టయ్య లక్ష్మి, ఆదిత్య, ప్రణవి, దంపతులు ఆదివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వెండి నందులను బహూకరించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి వెండి నందులను బహూకరించిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## సంవత్సరీకానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

*గణపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సతీమణి లీల గత సంవత్సరం మృతిచెందగా ఆదివారం నిర్వహిస్తున్న సంవత్సరీక కార్యక్రమానికి గణపురం మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లీల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, దోమల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్యశిబిరానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు

మరిపెడ,ఏప్రిల్27,(ప్రభాతవార్త): ప్రగతిసేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం అయ్యేలా కృషిచేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రగతి సేవాసమితి జిల్లా కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకు 13ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహించి 715మందికి ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్లతో పాటు కుటుంబాల సర్వే ద్వారా



వివిధ రకాల వ్యాదుల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తినైపుణ్య శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ఈ రోజు నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 93మందికి పరీక్షించగా 40మంది ఆపరేషన్‌కు ఎంపిక కావడం జరిగిందని వారిని హైద్రాబాదులోని శంకర కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం పంపినట్లు తెలిపారు. ప్రగతి సేవా సమితి సభ్యులు జినక సువార్త, ప్రోగ్రాం ఆఫీసర్ శివరంగా, తప్పెట్ల సతీష్, అలువాల మంజుల, జినక కృష్ణమూర్తి, తులిస్యనాయక్, నలబోతు విజయ పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

## బిఆర్ఎస్ సభకు ఏకశీల స్కూల్ బస్

మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు మహబూబాబాద్ చెందిన ఏకశీల స్కూల్ బస్‌ను ఉపయోగించారు. ఇటీవల రోడ్డు రవాణా సంస్థ జిల్లా అధికారి వేసవి సెలవుల్లో స్కూల్ బస్సులను మరామత్తులకు, స్వంత పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లడానికి మాత్రమే ఉపయోగించాలని జిల్లా పరిధిలో మాత్రమే బస్సును ఉపయోగించుకోవాలని సూచించారు. అయితే బిఆర్ఎస్ సభకు ఏకశీల స్కూల్ బస్సులను తరలించడంతో ప్రజల్లో తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై జిల్లా రవాణాశాఖ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారిసంఖ్యలో తరలిన గులాబి దళం

గార్ల, ఏప్రిల్27 (ప్రభాతవార్త):



మండల పరిధి 20గ్రామపంచాయితీల పరిధి గ్రామాల నుండి బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఛలో ఒరుగల్లు సభకు గులాబిదళం భారిసంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. భారత రాష్ట్రసమితి రజతోత్సవ సభకు ఆయా గ్రామపంచాయితీల పరిధి గ్రామాల నుండి ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ నేతలు గులాబిపార్టీ జెండాను ఆవిష్కరించి మండల కేంద్రానికి చేరుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గులాబిపార్టీ జెండాను మండల నాయకులు, కార్యకర్తలో కలిసి ఆవిష్కరించి, అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళ్ళు అర్పించి బయలుదేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కెసిఆర్ పిలుపు మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గులాబి రజతోత్సవ సభకు మండల పరిధి నుండి 10 డబుల్‌డెక్కర్ బస్సులు, కార్లు, వివిధ వాహనాలలో భారిసంఖ్యలలో కార్యకర్తలు, అభిమానులు బయలుదేరామన్నారు. మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ ధరావత్ సక్రు, మండల నాయకులు గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, భూక్య రమేష్, తాళ్ళూరి కొండల్‌రావు, బుడిగె మురళి, లక్ష్మిశెట్టి శ్రీనాథ్, యాకూబ్‌పాషా, లక్ష్మారెడ్డి, బూర్ల కొండల్‌రావు, మీగడ శ్రీనివాస్, అజ్మీర బాలాజీనాయక్, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

## దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**-ఉగ్రదాడిని యావత్ ముక్తకంఠంతో ఖండిస్తున్నారు**

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్**

గార్ల, ఏప్రిల్27 (ప్రభాతవార్త):



జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాంలో అమాయకపు భారతీయులపై కాల్పులు జరిపి హత్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, ఈమారణహోమాన్ని యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. ఉగ్రదాదులను తీవ్రంగా ఖండిస్తు ఉగ్రదాదుల్లో మరణించిన భారతపౌరులకు ఆత్మకుశాంతి చేకూరాలని సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన పురవీదుల్లో క్రొవ్వొత్తులతో భారిగా ర్యాలీ నిర్వహించి స్థానిక చాపలమార్కెట్ సెంటర్‌లో ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉగ్రవాదులను నిర్మూలనకు కేంద్రప్రభుత్వం చేపట్ట చర్యలకు యావత్ సమాజం సమర్థిస్తుందన్నారు. ఇకపై ఉగ్రవాదులపై నిఘా వ్యవస్థలను మరింత పటిష్టం చేయాలని కోరారు. ప్రతిఒక్కరు భగత్‌సింగ్‌ను స్పూర్తిగా తీసుకోవాలని, ఉగ్రవాదంపై పోరాడాలని, లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. కుల,మత బేధాలను మరచి, పార్టీలకు అతీతంగా ఐక్యంగా ముక్తకంఠంతో దేశానికి అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయకార్యదర్శి రాగంరమేష్, ధూపాటి జనార్ధన్, లావుడ్య భీముడు, ధరావత్ వీరన్న, మాగం లోకేష్, ఇరుగు వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, పచ్చిపాల నాగయ్య, మల్లారపు భిక్షం, సింగు రమేష్, దార్ల నాగేష్, శివ, రాగం సత్యం, చౌకాల బిక్షం, తదితరులున్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో మాజీమంత్రి పూజలు

కురవి,ఏప్రిల్27,(ప్రభాతవార్త):



బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ వేడుకలు విజయవంతం కావాలని కోరుతూ మాజీ మంత్రి సత్యావతిరాథోడ్ ఆదివారం కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభకు వెళ్లేవారికి బిఆర్ఎస్ పార్టీ గుర్తుతో ప్రత్యేకంగా తయారుచేయించిన గొడుగులను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఐలి నరహరిగౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు కొణతం విజయ్, రాజునాయక్, బాదె నాగన్న, భాస్కర్, నూతక్కి నర్సింహరావు, నెహ్రూనాయక్, శ్రీనునాయక్, వినోద్, భద్రునాయక్, జీవన్, సాంబశివరావు, అల్లూరి కిషోర్‌వర్మ, సూరయ్య, రవి, వినోద్, రాకేష్, వెంకట్‌గౌడ్, సురేష్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ చైర్మన్‌కు ఘన సన్మానం

కురవి,ఏప్రిల్27,(ప్రభాతవార్త): ఇటీవల ఆత్మ చైర్మన్‌గా ఎన్నికైన నల్లు సుధాకర్‌రెడ్డిని శనివారం సింగు రమేష్, దడగల నర్సయ్య, ఇరుగు సుగుణల ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ సహకారంతో ప్రభుత్వపరంగా అన్ని రకాల సహకారాలు అందేలా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తిగా భగవద్గీత ప్రవచనాలు

గార్ల, ఏప్రిల్27 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఖమ్మం ఇస్కాన్ కమిటి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో భగవద్గీత ప్రవచనాలను భక్తులకు వినిపించారు. గత రెండు వారాలుగా ప్రతి శనివారం ఏర్పాటులో భాగంగా గార్ల ఇస్కాన్ కమిటి బేతి సత్యం ఆధ్వర్యంలో ఆలయంలో సత్సంగం ఏర్పాటు చేశారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఖమ్మం ఇస్కాన్ ఆలయం నుండి రామ్‌లక్ష్మణ్ ప్రభు భక్తులకు భగవద్గీత ప్రవచనాలలో శ్రీకృష్ణ భగవానుడు పార్థుడికి బోధించిన సారాంశం వివరించారు. అనంతరం భక్తులకు బేతి వెంకటేశ్వర్లు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈకార్యక్రమంలో భక్తభజన మండలి సభ్యులు, భక్తులు, మహిళా భక్తులు, తదితరులున్నారు.



## శ్రీరామదండు108 ఆధ్వర్యంలో అమవాస్య అన్నప్రసాద పంపిణి

గార్ల, ఏప్రిల్27 (ప్రభాతవార్త): శ్రీరామదండు 108 కమిటి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ రామాలయం, పుట్టకోట రామాలయంలో బజారులో భక్తులకు అమావాస్య అన్నప్రసాదాన్ని పంపిణి చేశారు. ఈసందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతు అమావాస్య సందర్భంగా శ్రీరామదండు 108కమిటి ఆధ్వర్యంలో 11వనెల అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు కట్టా రమేష్, గౌరవ్అగ్రవాల్, తదితరులున్నారు.



# రజితోత్సవ సభకు బారీగా జనం తరలింద్రు

## బిఅర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత

నెల్లికుదురు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఉద్యమనేత,మాజీ ముఖ్యమంత్రి కేసిఅర్ తలపెట్టిన వరంగల్ ఎల్కతూర్తి సభకు స్వచ్ఛంధంగా బారీ సంఖ్యలో జనం తరలినట్లు బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత తెలిపారు.ఆదివారం మండలంలోని మునిగలవీడు గ్రామ బిఅర్ఎస్ నాయకులు నల్లాని నవీన్‌రావు ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న బస్సుతోపాటు వివిద వాహానాలకు జెండాఊపి ప్రారంబించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రంలోని ప్రజలు పాలకులు చేస్తున్న పాలనపై నమ్మకం కొల్పొయి,సారే రావలి..కేసిఅరే తెలంగాణకు సిఎం కావాలనే బలమైన అకాంక్షతో జనం కేసిఅర్ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్తుండటం ఈ రోజు చూస్తున్నామన్నారు.జిల్లాలో మేము అనుకున్న జనసమీకరణకన్నా మా అంచనాలు మించి, జిల్లా టార్గెట్‌ను మించి వేలాధిగా జనం



తరలివెళ్ళారన్నారు.అదే విదంగా నెల్లికుదురు మండలం నుండి 20బస్సులు,20డిసిఎంలతో పాటు పాతికకు మించి కార్లలతో దాదాపు 25 వందల మందికి పైగా నెల్లికుదురు మండలం నుండి సభకు తరలివెళ్ళడంతో మండలంలోని బిఅర్ఎస్ పార్టీ ఎంత బలంగా ఉందో అర్ధం చేసుకొవచ్చునన్నారు.కాగ మండలంలోని పలు గ్రామాల నుండి నాయకులు,కార్యకర్తలు తమతమ నాయకత్వంలో జనాలను వాహానాలను ద్వార తరలించగా,రామకృష్ణ క్రాస్‌రొడ్డు వద్ద డా.సీతామహాలక్ష్మి వావిలాల బస్సులోని నాయకులు,కార్యకర్తలతో కలిసి బస్సును ప్రారంభించారు.నైనాల గ్రామంలో బిఅర్ఎస్ నాయకులు జై తెలంగాణ,జై కేసిఅర్ అని ముద్రించిన బనీనులకు ధరించి, డ్యాన్సులు,నృత్యాలు అందనంగా అట్టహాసంగా సభకు బయల్దెదారారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,వెన్నాకుల శ్రీనివాస్,పులి రామచంద్రు,పెరుమాండ్ల ఉపేందర్,బత్తిని అనీల్‌గౌడ్, బొజ్యానాయక్,చిర్ర శ్రీనివాస్, వెంకటసాయిలు,బత్తిని అజయ్,కందగట్ల వెంకటేష్,తూళ్ళ వివేక్,రాజిరెడ్డి,యాది రాజులతోపాటు వివిద గ్రామాల పార్టీ అద్యక్ష, కార్యదర్శులు.అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,పార్టీ శ్రేయోభిలాషులు, సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27



మండలంలోని చిన్న నాగారం గ్రామంలో ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన భత్తి పట్ల ఐలయ్య కుటుంబాన్ని గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, జిల్లా నాయకులు బండారి శ్రీనివాసరెడ్డి, మునిగంటి కుమార్,బైరు కొమురయ్య,బూఖ్య లక్ష్మణ్, వడపల్లి సందీప్, ఉడుత అనిల్, అయినాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు తరలి వెళ్లిన మండల టిఆర్ఎస్ నాయకులు

నరసింహుల పేట.. ప్రభాతవార్త 26

నేడు వరంగల్ లో తలపెట్టిన టిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సమావేశానికి మండలాల నుండి టిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఎంపిటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు గూగుల్ రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మెరుగు శంకర్ బోడపట్ల నరసయ్య వెళ్ళ నాయకులు మధుసూదన్ రెడ్డి సుధీర్ రెడ్డి గుజి వీరస్వామి రవీందర్ రెడ్డి బొల్లం రమేష్ నర్సింహారెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

బయ్యారం,ఏప్రిల్27,ప్రభాతవార్త:



ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో నిరసన చేపట్టారు. తుడుం వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోకాళ్ల మురళీకృష్ణ, డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ బడా కార్పొరేట్ శక్తులకు ఖనిజ వనరులను అప్పగించడానికి అడవుల్లో జీవిస్తున్న ఆదివాసి గిరిజనులను ఖాళీ చేయించడమే లక్ష్యంగా కేంద్రబలగాలను తీసుకొచ్చి ఆదివాసి గిరిజనులను అతి కిరాతకంగా చంపివేయడం, న్యాయ సూత్రాలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. ఒక పక్క శాంతిచర్చలు జరుపాలని మేధావులు ప్రకటిస్తున్నప్పటికీ ఖాతరు చేయకుండా అడవులను కాళీ చేసి ఖనిజ వనరులను కార్పొరేట్‌లకు అప్పగించడానికే ఇట్టి చర్యలకు పూనుకుంటున్నారని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేసి శాంతిచర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊకే పద్మ, రామగిరి బిక్షం, రాకేష్, వెంకన్న, మురళి, నాగేశ్వరరావు, వీరభద్రం, భగవాన్, రాము, నాగేశ్వరరావు, ఐలయ్య, సంగన్న, మహేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

చెన్నారావుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వేడుక సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ఏర్పాటు చేసిన జెండాను మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎండి.రఫి, తూటి శ్రీనివాస్, ఎం.ఎ.గఫర్, విజయరామరాజు, నరేందర్, మల్లయ్య, సాంబయ్య, రమేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బిఆర్ఎస్ జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే

చిన్నగూడూరు,ఏప్రిల్27,ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జెండా ఎగురవేశారు. అనంతరం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు కార్యకర్తలను ఉత్తెజరుస్తూ బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు భారీగా తరలివేళ్లారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భిఆర్ఎస్ పార్టీ సంస్థాగత దినోత్సవం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27




తెలంగాణ రాష్ట్ర అవతరణకు భిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆయా గ్రామాల భిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇనుగుర్తిలో బేతమల్ల చంద్రయ్య, చిన్న నాగారంలో మద్దెల సుధాకర్, చిన్న ముప్పారంలో నామాల మహేష్ పార్టీ జెండా వనతం చేసి సంస్థాగత దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎఫ్ హెచ్ డి ఫౌండేషన్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం

### హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 27




నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని మండలంలోని చీన్య తండా గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అసిస్టెంట్ మేనేజర్ జయకృష్ణ శాస్త్రవేత్త మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థుల భవిష్యత్తును వెలికి తీర్చే స్ఫూర్తి దాయకమైన అవకాశం అని ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని ఈ శిబిరంలో ఐఐటి ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల మాజీ విద్యార్థులు మరియు నిపుణులు విద్యార్థులకు మార్గదర్శనం అందిస్తారని విద్యార్థులకు లైబ్రరీ కోసం 500 కు పైగా వస్తువులు ఇంగ్లీష్ డిక్షనరీ,గ్రామర్ పుస్తకాలు, స్వామి వివేకానంద గ్రంధాలు, నోట్ బుక్స్, కంప్యూటర్లు ఉచితంగా పంపిణీ చేశారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల, అదనపు డీఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ జే రాజారాం, బ్యాంక్ మేనేజర్ భాస్కర్,మాజీ సర్పంచ్ అరుణ హరిచంద్, దేశ, రాంజీ, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి..

ఎడ్యుకేషన్ కేయు, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్




టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వ విద్యాలయాలలో 927 మంది పార్ట్ టైం అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎస్ డిఎల్సిఇ లోని జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను మానవతా కోణంలో చూసి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరునహరి శేషు డాక్టర్ విజయకుమార్ డాక్టర్ బిక్షపతి డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ రాజేందర్ డాక్టర్ కుమార్ డాక్టర్ నాగరాజు డాక్టర్ దాసు డాక్టర్ ఫణీంద్ర డాక్టర్ సురేష్ డాక్టర్ సదానందం డాక్టర్ రమేష్ డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మెఎడ్యుకేషన్

ఎడ్యుకేషన్ కేయు, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త):

కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు 9వ రోజు తమ సమ్మెను కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా కొనసాగించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ప్రొఫెసర్ జేఏసీ నేతలు డా. శ్రీధర్ కుమార్ లోధ్, డా.సాదు రాజేష్, తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల కి ఉద్యోగ భద్రత కల్పించాల్సి న




బాధ్యత ఉందని, లేనట్లయితే రాష్ట్రంలో 12 యూనివర్సిటీలు సంక్షోభంలోకి వెళ్లబోతున్నాయని, అనేక సంవత్సరాల తరబడి విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించడం తగింది కాదని ఈ సందర్భంగా విమర్శించారు 1200 కు పైగా కుటుంబాలు ఆవేదనతో సమ్మెలోకి రావడం జరిగిందని ఆయా యూనివర్సిటీలో వి.సీలు బాధ్యతలు తీసుకొని ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్ , డా.జూల సత్య,డా. సూర్యనారాయణ, డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా.సునీత, డా. భాగ్య, డా. సుకన్య, డా. ఉషా కిరణ్,డా.శ్రీలత, డా. సత్యనారాయణ డా.విద్యాసాగర్,డా. బ్రహ్మం, డా. రంజిత, డాక్టర్ కె మధుకర్ రావు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఆరూరి సూర్యం డాక్టర్ రమేష్ సౌజన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు కల్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

### -284 క్వింటాళ్లకు 1,42,000 బోనస్, 150 క్వింటాళ్లకు 75000 బోనస్‌లు పొందిన రైతులు

సంగెం, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త)

సంగెం మండల కేంద్రంలోని ఝాన్సీలక్ష్మీబాయి, గ్రామీణ పేదిరక నిర్మూళన సంస్థ(ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాకే రైతు కల్లల్లో ఆనందం కనపడుతుందని రైతులు పండించిన సన్నవడ్లకు ప్రత్యేకంగా బోనస్ అందించడంతో వారి ఆనందానికి అవధులు లేవని, ప్రతి ఒక రైతుకు, ప్రతి క్వింటాకు రూ.500 ఇవ్వడంతో పాటు ఇటు రైతుబంధు అదనంగా ఎకరాకు ఆరు వేలు బ్యాంకులో వేస్తుందని, ఇప్పటి వరకు నాలుగు ఎకరాల వరకు రైతుబంధు అందివ్వడం జరిగిందని, నాలుగు ఎకరాల పై త్వరలోనే రైతుబంధు తమ ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. చింతలపల్లి గ్రామానికి చెందిన ధరావత్ శ్రీనివాస్ అనే రైతు అతను పండించిన 280 క్వింటాళ్ల సన్న వడ్లకు 1,42000 బోనస్ అందగా, అదే గ్రామానికి చెందిన బోడ నర్సింహా అనే రైతుకు 150 క్వింటాళ్ల సన్నాలకు 75000 బోనస్‌తో లబ్దిపొందారని వీరి కళ్లల్లో తమ ఆనందాన్ని తిలకరించారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ రైతులను ఘనంగా అభినందించారు. మిగతా రైతులు కూడా తమరు పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం నియమించిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఆయన రైతులను కోరారు. నాటి కేసిఆర్ కుటుంబ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో దిగబడిపోయి రాష్ట్రం దివాల తీసే దిషగా ముందు వరుసలో ఉంచారని ఆయన నాటి కేసిఆర్ పాలనపై దుయ్యబట్టారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ తెలంగాణ అభివృద్ధిని ఫణంగా పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే నిరంతరం శ్రామికుడిలా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వానిదే అని నాడు కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని రద్దు చేసి పేదోడి కడుపు నింపడమే లక్ష్యంగా సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. ఈ రోజు గత కేసిఆర్ ప్రభుత్వంలో ఏదో సాధించినట్లుగా ఈ రోజు వరంగల్ జిల్లాలో రజతోత్స వం జరుపుకోవడం సిగ్గుచేటని గత ప్రభుత్వాన్ని ఆయన విమర్శనాత్మకంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్ మండల వ్యవసాయాధికారి యాకయ్య, మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, జిల్లా నాయకులు కందకట్ల నరహరి, సంగెం మండల మాజీ కిసాన్ సెల్ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగామ రమేష్, ఏపిఎం కిషన్, ఏఈవో కార్తిక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, డిఆర్‌డిఏ సీసీ బొజ్జ సురేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అచ్చనాగరాజు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల రవి, మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ బండి రాధిక, నాయకులు ఇండ్ల శ్రీనివాస్, అప్పాల కవిత, సంధ్యారాణి, మెట్టుపల్లి రమేష్, మంజుల, లక్ష్మి, అనురాధ, కుమారస్వామి, ఎలియా, మహిళా రైతులు, అధికార ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## 29 వ డివిజన్ లో క్షేత్ర స్థాయి లో పర్యటించిన మేయర్ వాసవి

### కాలనీ రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతాల్లో పరిశీల.

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ పరిధి లోని వాసవి కాలనీ రామన్న పేట గాంధీ బొమ్మ గంగపుత్ర వీధి ప్రాంతాల్లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదివారం క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఈ సందర్భం గా స్థానికం గా ఉన్న శానిటేషన్ డ్రైన్ సి సి రోడ్ ల ఏర్పాటు తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకొని పరిష్కరించడానికి గాను అధికారులతో చరవాణి లో మాట్లాడిన మేయర్ వేగవంతం గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్థానికం గా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరు గా అడిగి తెలుసు కోవడం జరిగిందని సుదీర్ఘం గా అపరిష్కృతం గా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు ఒరుగంటి పూర్ణ వడ్లకొండ విజయ్ పసునూరి చందర్ పాకాల సాంబయ్య దేవరకొండ కృష్ణ అప్పరాజు లక్ష్మీ కొలిపాక పద్మ సారం పద్మ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్ హంటర్ రోడ్ లోని ఆవోపా భవన్ లో జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ తరగతులను ఆయన ప్రారంభించారు .ఈ ఉద్యమ తరగతులకు టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు సిహెచ్




రవీందర్ రాజు ,తాటికాయల కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర గురించి వక్తగా సోమశేఖర్ బోధించారు .అలాగే లీవ్ రూల్స్, సర్వీస్ రూల్స్ గురించి మరో రాష్ట్ర కార్యదర్శి కె రంజిత్ కుమార్ వక్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కె సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షి ంచుకోవాలని, ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని అన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిలు పెండెం రాజు, సి సుజన్ ప్రసాద్ రావు ,, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాజారాం, మేకిరి దామోదర్, ఎస్ జ్యోతి ,ఎం అన్నా దేవి ఇంకా రెండు జిల్లాల కార్యదర్శులు సిహెచ్ లింగారావు, సి ఎస్ ఆర్ మల్లిక్ ,పి చంద్రయ్య, కే రమేష్, రేణుక ,గుండు కరుణాకర్ ,పాక శ్రీనివాస్ ,నామోజు శ్రీనివాస్ ,పద్మలత ,మండల బాధ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన చల్లా.

నడికూడ, ఏప్రిల్ 27,(ప్రభాతవా



హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్స వ వేడుక సందర్భంగా పార్టీ జెండాను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత ఉన్నచోటనే ఉద్యోగం చేయాలన్న లక్ష్యాన్ని విడనాడాలి

**అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మెగా జాబ్ మేళలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు



ఆదివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాలులో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత ఉపాధి కోసం ఇతర జిల్లాలకు సైతం వెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పంజాబ్ నుండి, ఎస్పి మహారాష్ట్ర నుండి వచ్చిన మన జిల్లాలో ఉద్యోగం చేస్తున్నారని, యువత ఉన్న చోటనే ఉద్యోగం చేయాలన్న లక్ష్యాన్ని విడనాడాలని స్పష్టం చేశారు. జిల్లాలో సింగరేణి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం సాధించడానికి శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు లేక మద్యం, మత్తు పదార్థాలు కు బానిసలవుతున్నారని, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి కల్పన వల్ల జీవనోపాధి. లభిస్తుందని, తద్వారా ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఎంతో సంతో పడతారని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 80కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. భవిష్యత్‌లోనే జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. యువత భవిష్యత్తు కొరకు పరిశ్రమలను తీసుకురావడం ద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ఈ రోజు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు, ఈ జాబ్ మేళా నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందజేశారు. విస్తృతంగా ప్రచారం చేసిన మీడియాను అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 80 పరిశ్రమ లు జాబ్ మేళాలో పాల్గొన్నారని, 10 వేల మందికి పైగా నిరుద్యోగులు ఆన్లైన్ ద్వారా నమోదు అయినట్లు తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కమిటీలు వేసి యువతకు సమాచారాన్ని చేరువ చేసినట్లు తెలిపారు. యువత అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంపెనీల్లో మన రాష్ట్రంలో ఏ జిల్లాలో అవకాశం కల్పించిన అక్కడికి వెళ్లి ఉద్యోగం చేసుకుంటూ తదుపరి మరింత ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. మొదటి ఉద్యోగం ఎంతో మధురానుభూతినిస్తోందని ఈ అవకాశాన్ని ఆసరా చేసుకుని మరిన్ని ఉద్యోగాలు సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు. ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగుతున్న నరమేధాన్ని వెంటనే ఆపాలి

నర్సంపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

ఛత్తీస్గఢ్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో కర్రెగుట్ట ప్రాంతంలో గత నాలుగు ఐదు రోజులుగా యుద్ధక్షేత్రాన్ని తలపిస్తున్న కగార్ పేరుతో కొనసాగుతున్న నరమేదాన్ని వెంటనే ఆపాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, డివిజన్ నాయకులు జక్కుల తిరుపతి, వెంకటస్వామిలు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్దన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు పార్టీ ఇటీవల కాలంలో శాంతి చర్యలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నాయని, ఈ ప్రాంతంలో గతంలో లేని విధంగా ఆదివాసీ సమాజంపై నరమేదాన్ని కొనసాగిస్తున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్తులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్యలు జరపాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేదావులు బుద్ది జీవులు ఆలోచన పరుల నుండి పెద్ద ఎత్తున ముందుకొస్తున్న వాస్తవాలను ఇప్పటికైనా గుర్తెరిగి శాంతి చర్యలకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేస్తుందన్నారు. వెంటనే కొనసాగుతున్న సైనిక కూమింగునువ ఎంటనే ఉపసంహరించుకోవాలని తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ న్యూడెమాక్రసీ పార్టీ ఏప్రిల్ 27, 28 తేదిలలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగా నర్సంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిషా కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గొర్రె ప్రదీప్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, భీమగాని మల్లయ్య, సాంబయ్య, పివైఎల్ళ జిల్లా నాయకులు కానుగుల రంజిత్, పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు పూలక్క, జిల్లా నాయకులు సంధ్య, సౌందర్య, ఐఎఫ్టియు డివిజన్ నాయకులు అశోక్, సుమన్‌బాబు, శివకుమార్, స్వామి, కొలిపాక సుధాకర్, చిరంజీవి తదతరులు పాల్గొన్నారు.



**ఎల్కతుర్తి సభకు జన సమీకరణలో**

# విఫలమైన మాజీ ఎమ్మెల్యే

**-మానుకోట నుండి అంతంత మాత్రంగా వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు**

**-నియంతలా వ్యవహరిస్తున్నారంటున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు**

**-నేతల వర్గపోరుతో కార్యకర్తల్లో అసహనం**

**-పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారంటూ ఆరోపణలు**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ 24సంవత్సరాలు పూర్తిచేసుకొని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఒకవైపు పార్టీ వేడుకలు జరుపుకుంటుంటే మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీలో మాత్రం అంతర్గత కుమ్ములాటలతో పార్టీని పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని సొంతపార్టీకి చెందిన వారే బహిరంగంగా ఆరోపణలు చేయడం గమనార్హం. వివరాల్లోకి వెళితె ఎల్కతుర్తి సభకు మానుకోట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ శ్రేణులను



తరలించడంలో మాజీ శాసనసభ్యులు పూర్తి విఫలమయ్యారని చెప్పడానికి ఖాళీ బస్సులే నిదర్శనం. నియోజకవర్గం నుండి ఏర్పాటు చేసిన వాహనాల్లో సగానికి లోపే కార్యకర్తలు వెళ్లారు. బిఆర్ఎస్ నాయకుల వర్గపోరుతో మహబూబాబాద్‌లో పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మరే ప్రమాధం ఉందని పార్టీకి చెందిన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానుకోట మాజీ ఎమ్మెల్యే నియంతలా వ్యవహరించడంతోనే పార్టీలో అంతర్గత కలహాలు ఏర్పాడ్డాయని పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. ప్రక్కనే ఉన్న డోర్నకల్ నియోజకవర్గం నుండి వేలాదిమంది ప్రజలను, పార్టీ కార్యకర్తలను తరలించడంలో ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కీలకపాత్ర పోషిస్తే ఇక్కడ అందుకు భిన్నంగా సగంమంది ప్రజలు కూడా వెళ్లలేదు. ఉద్యమ సమయంలో మహబూబాబాద్ నుండి కీలక పోత్ర పోషించిన నాయకులను సైతం పక్కకు పెట్టడంతో పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. పార్టీ కోసం ఆహార్నిశలు కృషిచేసి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిపించి పార్టీని పటిష్టపరిస్తే ప్రస్తుతం తమను పట్టించుకోవడంలేదని పార్టీ మారి కొత్తగా వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బిఆర్ఎస్ సభకు తరలించడానికి ఒక్కోవార్డుకు సుమారుగా రూ.10వేలు ఇవ్వడంతో పాటు వాహన ఏర్పాట్లు చేసి ప్రజలను తరలిస్తున్నారట. నియోజకవర్గానికి అరకోటికి పైగా నిధులు సమకూర్చినట్టుగా విశ్వసనీయ సమాచారం.

**-సొంతపార్టీ వారినే మరో వర్గమని చెప్పి పక్కకు పెట్టిన వైనం:**

సొంతపార్టీలోనే మరో వర్గానికి చెందిన మాజీ వార్డు కౌన్సిలర్‌లను కనీసం పట్టించుకోకుండా పూర్తిగా విస్మరించారని సదరు మాజీ వార్డు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. అయినా వారు పార్టీపై అభిమానంతో మాజీ వార్డు కౌన్సిలర్లు తమ వార్డులోని కార్యకర్తలను సభకు తరలించడంలో సక్సెస్ అయ్యారని పార్టీకి చెందిన పలువురు చర్చించుకుంటున్నారు. ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజుల్లో మానుకోట బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేకుండా పోతుందని సొంతపార్టీకి చెందిన నేతలే బహిరంగంగా చెబుతున్నారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడంలో జిల్లాలో పార్టీ పూర్తిగా విఫలమైంది. మాజీ ఎమ్మెల్యే స్థానికంగా ఉండకపోవడంతో కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.